మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :277 ఎడిటర్: గొడిశాల సోమయ్య శనివారం 08-03-2025 పేజీలు :8 వెల : 3 రూ



విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066


## రేవంత్ మాస్టర్ ప్లాన్...

### కేంద్రమంత్రులకు భట్టి ఫోన్



హైదరాబాద్, మార్చి 7: ప్రజాభవన్‌లో రేపు (శనివారం) ఆల్ పార్టీ ఎంపీల సమావేశంజరుగనుంది. కేంద్రంలో పెండింగ్ సమస్యల పరిష్కారం ఎంజెడాగా ఈ సమావేశం జరుగనుంది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కఅధ్యక్షతన ఉదయం 11 గంటలకు ప్రజాభవన్‌లో సమావేశం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్యఅతిధిగా హాజరుకానున్నారు. అలాగేకేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండిసంజయ్‌లకు ఆహ్వానం పంపారు. అలాగే తెలంగాణ ఎంపీలందరికీ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఫోన్ చేసి ఆహ్వానించారు. ఆల్ పార్టీ సమావేశాన్ని ఏర్పాటు చేయాలని నిన్న(గురువారం) జరిగిన కేబినెట్ సమావేశంలోనే నిర్ణయించారు. జానారెడ్డి, భట్టి విక్రమార్క నేతృత్వంలో కమిటీని వేసి ఆల్ పార్టీ సమావేశాన్ని నిర్వహించి రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన వాటాలు, రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలపై అఖిలపక్షంగా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని ఇప్పటికే ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగా నిన్న కేబినెట్‌లో తీర్మానం చేయడంతో పాటు భట్టి, జానా నేతృత్వంలో కమిటీని కూడా వేసింది. వెంటనే రంగంలోకి దిగిన కమిటీ.. స్వయంగా అన్ని పార్టీలకు సంబంధించిన ఎంపీలకు భట్టి ఫోన్‌లు చేసి సమావేశానికి రావాల్సిందిగా ఆహ్వానించారు. రేపు ఉదయం 11 గంటలకు ప్రజాభవన్‌లో ఆల్ పార్టీ ఎంపీల సమావేశం నిర్వహించనున్నారు. భట్టి, జానారెడ్డి నేతృత్వంలో జరుగనున్న 2లో

# బీసీ లకు విద్య, ఉద్యోగాల్లో

# 42 శాతం రిజర్వేషన్లు



హైదరాబాద్, మార్చి 7: తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు సర్కార్ గుడ్‌న్యూస్ చెప్పింది. విద్య, ఉద్యోగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని మంత్రివర్గం నిర్ణయించింది. అలాగే ఎస్సీ వర్గీకరణపై జస్టిస్ షమీమ్ అక్తర్ ఇచ్చిన సవరణ నివేదికను మంత్రి వర్గం ఆమోదం తెలిపింది. సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన గురువారం సచివాలయంలో జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఇందులో బీసీ కులగణన, రిజర్వేషన్ అంశాలపై మంత్రివర్గం చర్చించింది. బీసీల రిజర్వేషన్లను 42 శాతానికి పెంచేందుకు ముసాయిదా బిల్లు మంత్రివర్గం ముందుకురాగా దానికి అమోదం తెలిపారు. విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థలకు వేర్వేరు బిల్లులకు తీర్మానం చేయాలని నిర్ణయించింది. గతంలో బీసీ రిజర్వేషన్లను 37 శాతానికి పెంచుతూ కేంద్రానికి పంపించిన తీర్మానాన్ని వెనక్కు తీసుకోనున్నట్లు క్యాబినెట్ నిర్ణయాలను మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్ మీడియాకు వెల్లడించారు. ఒక తీర్మానం పెండింగ్‌లో ఉన్నపుడు మరో తీర్మానం చేయడం కుదరనందువల్ల ఇందుకు నిర్ణయించామని అన్నారు. ప్రభుత్వం చెప్పినట్లు బలహీనవర్గాలకు 42% రిజర్వేషన్లు కల్పించేలా చట్టాన్ని తీసుకువచ్చి.. అమలు చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలతోపాటు విద్యా, ఉద్యోగాల్లో 42% రిజర్వేషన్ల అమలుకు రెండు వేర్వేరు తీర్మానాలు ప్రవేశపెట్టి అసెంబ్లీలో ఆమోదిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ సందర్భంగా వెల్లడించారు.అలాగే ఎస్సీ వర్గీకరణపై చట్టం చేసేందుకు సిద్ధంగా ఉన్నామని మంత్రి పొంగులేటి తెలిపారు. భవిష్యత్తులో ఎలాంటి న్యాయపరమైన చిక్కులు రాకుండా రాబోయే అసెంబ్లీలో చట్టం తేవాలని నిర్ణయించామని, ఆ మేరకు ముసాయిదా బిల్లుకు ఆమోదం తెలిపామని అన్నారు. అలాగే ప్రభుత్వానికి ప్రత్యేక పాలసీ ఉండాలని తెలంగాణ పర్యాటక విధానం 2025-30ను ఆమోదించామన్నారు. దీని కింద రాష్ట్రంలోని 27 ప్రత్యేక కేంద్రాలను అభివృద్ధి చేసి, ఐదేళ్లలో రూ.15 వేల కోట్లకు తగ్గకుండా పెట్టుబడులు, 3 లక్షల ఉద్యోగాలు వచ్చేలా పలు నిర్ణయాలు తీసుకుంటామని తెలిపారు. 2024 పారాలింపిక్స్ కాంస్య పతక విజేత దీప్తికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామన్నారు. కొత్త రెవెన్యూ డివిజన్లు, మండలాలకు 361 పోస్టులు, గురుకులాలకు 330 పోస్టులు మంజూరు చేసినట్లు తెలిపారు

## పాలస్తీనాలో భారతీయ కార్మికులను కాపాడిన ఇజ్రాయెల్ సైన్యం

ఇంటర్నెట్ డెస్క్: పాలస్తీనాలోని వెస్ట్ బ్యాంక్‌లో బందీలుగా 10 మంది భారతీయ కార్మికులను ఇజ్రాయెల్ దళాలు కాపాడి సురక్షిత ప్రాంతానికి తరలించాయి. స్థానిక మీడియా కథనాల ప్రకారం, వెస్ట్ బ్యాంక్ ప్రాంతంలోని అల్ జయిామ్ గ్రామంలో నిర్మాణ పనుల పేరిట వారిని ఉచ్చులోకి దింపి బందీలుగా మార్చారట. ఆ తరువాత వారి పాస్‌పోర్టులతో కొందరు పాలస్తీనా వారు ఇజ్రాయెల్‌లోకి అక్రమంగా ప్రవేశించేందుకు ప్రయత్నిస్తూ ఇజ్రాయెల్ దళాలకు చిక్కారు. అనుమానాస్పదంగా ఇజ్రాయెల్‌లోకి ప్రవేశిస్తుండగా వారు అక్కడి దళాలకు చిక్కారు. దీంతో, భారతీయులు బందీలుగా ఉన్న విషయం వెలుగులోకి వచ్చింది



## ఇందిరమ్మ ఇళ్లపై మంత్రి పొంగులేటి కీలక ప్రకటన..వచ్చే వారమే..



అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు తప్పకుండా అందజేస్తామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. శుక్రవారం కూసుమంచిలోని క్యాంపు కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. పేద ప్రజల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్న ఇందిరమ్మ రాజ్యం 15 నెలలు పూర్తిచేసుకుందని తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో కొన్ని ఇప్పటికే అమలు చేశామని, మిగిలినవాటిని కూడా త్వరలోనే పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే ఇందిరమ్మ ఇండ్ల మంజూరుపై కీలక ప్రకటన చేశారు మంత్రి పొంగులేటి.తెలంగాణ వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇళ్లు మంజూరు చేసే కార్యక్రమం వచ్చే వారంలో ప్రారంభమవుతుందని మంత్రి పొంగులేటి వెల్లడించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు బాగోలేనందు వల్ల తులం బంగారం పంపిణీ కొంత ఆలస్యమవుతున్నట్లు తెలిపారు మంత్రి పొంగులేటి. గత ప్రభుత్వ నిర్వాకం వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అస్తవ్యస్థంగా తయారైందని ఆరోపించారు. అయినా కూడా తెలంగాణ ప్రజానీకానికి ఎన్నికలలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి అమలు చేసుకుంటూ ముందుకెళ్తున్నామని చెప్పారు. ఆనాటి ప్రభుత్వం అభివృద్ధి పేరుతో అరాచకం సృష్టించిందన్నారు. వాటన్నింటినీ గాడిన పెడుతూ అభివృద్ధి, సంక్షేమం చేపడుతున్నామని అన్నారు. ఎక్కడా తగ్గకుండా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని చెప్పారు. పేదవారి కోసం ఇందిరమ్మ ప్రభుత్వం చిత్త శుద్ధితో పని 2లో

## పార్టీనేతలతో కేసీఆర్ భేటీ..

హైదరాబాద్, మార్చి 7: బడ్జెట్ సమావేశాల వేళ బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీకి వెళ్తారనే చర్చ జరుగుతోంది. ఎర్రవల్లి ఫాంహౌజ్‌లో పార్టీ ముఖ్యనేతలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కేసీఆర్ సమావేశం కొనసాగుతోంది. పార్టీ సంస్థాగత నిర్మాణంతో పాటు తాజాగా ఎమ్మెల్సీకి సంబంధించి అభ్యర్థి ఎంపిక, ఏప్రిల్ 27న బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావదినోత్సవం, అలాగే బడ్జెట్ సమావేశాలపై కూడా చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. ఏప్రిల్ 27న జరిగే బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నట్లు తెలుస్తోంది. మరోవైపు ఎమ్మెల్యేల ఎమ్మెల్సీ అభ్యర్థి ఎంపికపై సమావేశంలో చర్చకు వచ్చింది. రెండు స్థానాల్లో అభ్యర్థులను నిలబెట్టేలా కేసీఆర్ ప్లాన్ చేస్తున్నారు. అలాగే పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలను వెనక్కి రప్పించేలా కేసీఆర్ ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో మద్దతు కూడగట్టేలా బీఆర్ఎస్ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఈనెల 12 నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభంకానున్నాయి. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యేలకు కేసీఆర్ దిశానిర్దేశం చేస్తున్నట్లు తెలుస్తోంది. దాదాపుగా మూడు గంటలకు



## తెలంగాణ కేబినేట్ కీలక నిర్ణయాలు..

సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సమావేశమైన తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. నివేదికల ప్రకారం ఎస్సీ వర్గీకరణ ముసాయిదా బిల్లుకు ఆమోదం తెలిపింది. కేబినెట్ నిర్ణయాలను ప్రకటించారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంపుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. బీసీ రిజర్వేషన్ బిల్లుకు అందరూ సహకరించాలన్నారు మంత్రి పొన్నం ప్రభాకర్.ఫ్యూచర్ సిటీ అభివృద్ధి సహా తెలంగాణను కోర్ తెలంగాణ, అర్బన్ తెలంగాణ, రూరల్ తెలంగాణగా విభజించడం సహా 11 జిల్లాల్లో 1355 గ్రామాలతో %ష్ట్రఎుఝ% విస్తరణకు కేబినెట్ ఆమోదం తెలిపింది. మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ఇందిరమ్మ మహిళా శక్తి మిషన్ 2025 పాలసీ అమలుకు కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. అన్ని మహిళా సంఘాలను ఒకే గొడుగు కిందకు తెస్తామన్నారు మంత్రి పొంగులేటి. ప్రతీ రెవెన్యూ గ్రామానికి ఒక 2లో

## ఆర్టీసీ ఉద్యోగులకు శుభవార్త చెప్పిన తెలంగాణ ప్రభుత్వం!

తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త అందించింది. ఆర్టీసీ యాజమాన్యంతో చర్చించి ఆర్టీసీ ఉద్యోగులకు 2.5 శాతం డీఏ ప్రకటిస్తున్నట్లు రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. 2.5 శాతం డీఏ వల్ల ఆర్టీసీపై ప్రతి నెల రూ.3.6 కోట్ల భారం పడనుందని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. మహాలక్ష్మి పథకం ప్రారంభించిన తరువాత ఇప్పటి వరకు 150 కోట్ల మంది మహిళలు ఉచితంగా 2లో



# రేవంత్ మాస్టర్ ప్లాన్...

## కేంద్రమంత్రులకు భట్టి ఫోన్

ఈ సమావేశానికి సీఎం రేవంత్ రెడ్డి కూడా హాజరుకానున్నారు. బీజేపీకి సంబంధించిన ఎంపీలను కూడా సమావేశానికి రావాల్సిందిగా ఆహ్వానించారు. అందులో ప్రధానంగా కేంద్ర మంత్రులుగా ఉన్న బండి సంజయ్, కిషన్ రెడ్డిలకు కూడా ఆహ్వానాన్ని పంపారు. స్వయంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఫోన్ చేసి వారిని సమావేశానికి రావాల్సిందిగా ఆహ్వానించారు. ప్రధానంగా స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పించాలనే ఆలోచనలో తెలంగాణ రాష్ట్ర సర్కార్ ఉంది. అందుకు సంబంధించిన ముసాయిదా బిల్లును కూడా సిద్ధం చేసింది. డ్రాఫ్ట్ బిల్లును కూడా సిద్ధం చేయడంతో పాటు నిన్న కేబినెట్ భేటీ ఆమోద ముద్ర కూడా పడింది. ఈనెల 12 నుంచి ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాల్లో ఆ బిల్లుకు ఆమోదం తెలిపి కేంద్రానికి పంపించి షెడ్యూల్ 9కి మార్పు చేసి స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ పెంచుకునే అవకాశం కల్పించాలని కేంద్రాన్ని ప్రభుత్వం కోరనుంది. అందులో భాగంగా కేంద్రంపై ఒత్తిడి పెంచేందుకు అన్ని పార్టీలు తమతో కలిసి రావాలని తెలంగాణ ప్రభుత్వం కోరుతోంది. ఈ నేపథ్యంలో ఆల్ పార్టీ ఎంపీల సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నారు. అన్ని పార్టీలతో చర్చించి ఢిల్లీ స్థాయిలో తాము చేయబోయే పోరాటానికి అందరూ కలిసి రావాలని వినతి చేయనున్నారు.

# ఇందిరమ్మ ఇళ్లపై మంత్రి పొంగులేటి కీలక ప్రకటన..వచ్చే వారమే..

చేస్తోందన్నారు. ఇచ్చిన ప్రతి మాటను..హామీని ఆలస్యమైనా నిలబెట్టుకుంటామని మంత్రి పొంగులేటి తెలిపారు.

# పార్టీనేతలతో కేసీఆర్ భేటీ..

సమావేశం కొనసాగుతోంది. ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న బీఆర్ఎస్ పార్టీ అసెంబ్లీలో అనుసరించాల్సిన వ్యూహంతో పాటు పార్టీని సంస్థాగతంగా బలోపేతం దిశగా కేసీఆర్ అడుగులు వేస్తున్నారు. అలాగే బడ్జెట్ మాజీ సీఎం కేసీఆర్ హాజరయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. గత బడ్జెట్ సమావేశంలో ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క బడ్జెట్ ప్రవేశపెట్టిన సందర్భంలో ఒక్క రోజు మాత్రమే కేసీఆర్ అసెంబ్లీకి హాజరయ్యారు. అయితే మరోసారి బడ్జెట్ సమావేశాలు ప్రారంభంకానున్న నేపథ్యంలో కేసీఆర్ హాజరవుతారా లేదా అంటూ తెలంగాణ రాజకీయాల్లో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. ఈ క్రమంలో బడ్జెట్ ప్రవేశపెట్టే రోజు కేసీఆర్ అసెంబ్లీ వస్తారని తెలుస్తోంది. దీనిపై కూడా పార్టీ నేతలతో చర్చిస్తున్నట్లు సమాచారం.

# బిజెపి శ్రేణుల సంబరాలు

దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్) దేశంలో నరేంద్ర మోడీ నాయకత్వం బలపడుతుందనీఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో మూడు ఎమ్మెల్సీ స్థానాలకు గాను రెండు ఎమ్మెల్సీ స్థానాల్లో బిజెపి ఘనవిజయం సాధించినందుకు దేవరుప్పుల మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో బిజెపి మండల అధ్యక్షుడు పెద్ద గౌని రాజు ఆధ్వర్యంలో భారీ ఎత్తున బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేసి విజయోత్సవ సంబరాలు నిర్వహించడం జరిగింది. బిజెపి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి దుబ్బ రాజశేఖర్ గౌడ్. బిజెపి రాష్ట్ర నాయకులు కర్ర శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉపాధ్యాయుల పట్టభద్రులు భారతీయ జనతా పార్టీకి జై కొట్టారని అధికార కాంగ్రెస్ పార్టీకి కర్ర కాల్చి వాత పెట్టారని కొనియాడారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఒక సీటు కూడా గెలుచుకో పోవడం ఆ పార్టీకి చెంప పెట్టని తెలంగాణలో రాబోయేది బిజెపి ప్రభుత్వమని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా స్థానిక ఎన్నికల్లో కూడా భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధిస్తుందని తెలిపారు. ఎమ్మెల్సీ పట్టు బద్రులు ఉపాధ్యాయుల ఎన్నికల్లో పాల్గొన్న ప్రతివారికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో. బిజెపి జిల్లా బిజెపి పార్టీ సీనియర్ నాయకులు కాసాని సత్యనారాయణ, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటి అంజయ్య, మండల సీనియర్ నాయకులు ఉప్పల్ రెడ్డి, మైదం నాగేంద్ర, మండల ఉపాధ్యక్షుడు రామగిరి గణేష్, కారు పోతుల దినేష్, బిజెపిపార్టీ కార్యకర్తలు, నాయకులు,తదితరులు, పాల్గొన్నారు.





# ఆర్టీసీ ఉద్యోగులకు శుభవార్త చెప్పిన తెలంగాణ ప్రభుత్వం!

ప్రయాణించారని, దీనివల్ల ఉద్యోగులపై పని ఒత్తిడి పెరిగినా వారు నిరంతరం శ్రమిస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందించారు. మహిళా ప్రయాణికుల సంఖ్య భారీగా పెరగడంతో ఆర్టీసీ బస్సులకు డిమాండ్ పెరిగింది.మహిళా సమైక్య సంఘాల చేతే బస్సులు కొనిపించి ఆర్టీసీలో అద్దె ప్రాతిపదికన బస్సులు నడిపిస్తూ మహిళలు ఆదాయాన్ని అర్జించేలా చేయాలని భావించిన మంత్రి పొన్నం ప్రభాకర్, పంచాయతీ రాజ్ మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తో పాటు అధికారులతో పలుమార్లు ఈ అంశంపై చర్చించారు. దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా మొదటిసారి మహిళా సంఘాల చేత ఆర్టీసీ బస్సులు అద్దె ప్రాతిపదికన పెట్టి బస్సులకు యజమానులను చేస్తూ మహిళా సాధికారత దిశగా తెలంగాణ ప్రభుత్వం విజయం సాధించింది. రాష్ట్ర ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా వివిధ పథకాలు ఇప్పటికే అమలులోకి తీసుకొచ్చిన విషయం తెలిసిందే. రేపు మహిళా దినోత్సవం సందర్భంగా ఇందిరా మహిళా శక్తి ద్వారా మొత్తం 600 బస్సులు మహిళా సమైక్య సంఘాల ద్వారా ఆర్టీసీ తో అద్దె ప్రాతిపదికన ఒప్పందం జరగగా రేపు మొదటి దశలో 150 బస్సులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఇందిరా మహిళా శక్తి బస్సులు మొదటి దశలో 150 మండలాల్లో ప్రతి మండలానికి ఒక మండల మహిళా సమైక్య సంఘం ద్వారా ఒక బస్సు రేపు ప్రారంభం కానుంది. ఈ పైలెట్ ప్రాజెక్టు పాత ఉమ్మడి జిల్లాలైన వరంగల్, ఖమ్మం, కరీంనగర్, మహబూబ్ నగర్ జిల్లాలను పైలెట్ ప్రాజెక్టు గా ఎంపిక చేసి మహిళా సంఘాలను భాగస్వామ్యం చేశారు. మండల మహిళా సమైక్య ల ద్వారా కొనుగోలు చేసిన ఇందిరా మహిళా ఆర్టీసీ బస్సుల ద్వారా బస్సుల డిమాండ్ ప్రయాణికులకు ఉపశమనం కలగనుంది. మహిళా ప్రయాణికులకు ఇబ్బందులు తొలుగుతాయని ప్రభుత్వం భావిస్తోంది.

# తెలంగాణ కేబినేట్ కీలక నిర్ణయాలు..

జీపీవో ను నియమించాలని కేబినెట్ నిర్ణయించింది.గతంలో వీఆర్వో,వీఏవోలుగా పనిచేసిన వారికి అవకాశం కల్పిస్తామన్నారు మంత్రి పొంగులేటి.టీటీడీ తరహాలో యాదగిరి గుట్ట బోర్డు ఏర్పాటుకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అందుకోసం ఎండోమెంట్ చట్ట సవరణకు ఆమోదం తెలిపింది. తెలంగాణ టూరిజం పాలసీకి కేబినెట్ ఆమోదం తెలిపింది. పర్యాటక అభివృద్ధితో పాటు పెట్టుబడులపై ప్రభుత్వం దృష్టిసారించింది. ఇక పార్లమెంట్ పునర్విభన క్రమంలో దక్షిణాదికి నష్టం జరగకుండా ఉండేలా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మాజీ మంత్రి జానారెడ్డి ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని కేబినెట్ నిర్ణయించింది. రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూట్ సొసైటీల్లో 330 రెగ్యులర్,165 ఔట్ సోర్సింగ్ పోస్టుల భర్తీకి ఆమోదం తెలిపింది కేబినెట్.పారా ఒలంపిక్ పతక విజేత దీప్తికి ప్రభుత్వం ఉద్యోగం ఇవ్వాలని కేబినెట్ నిర్ణయించింది. హైదరాబాద్‌లో మిస్ వరల్డ్ పోటీల ఆతిథ్యానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.రాయికుంటలో 100 పడకలతో ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మానికి ఆమోదం తెలిపింది.

# మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలి : ట్యాగ్ లైన్ కింగ్ డాక్టర్ ఆలపాటి



నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : మహిళలు అన్ని రంగాలలో ముందుకు సాగినప్పుడే సమాజం ప్రగతి పథంలో నడుస్తుందని ప్రపంచ ప్రఖ్యాతి మోటివేషనల్ స్పీకర్, ట్యాగ్ లైన్ కింగ్ డాక్టర్ ఆలపాటి అన్నారు. శేరిలింగంపల్లి రచయితల సంఘం, తెలుగు వెలుగు సాహిత్య వేదిక, ఎస్ వి ఫౌండేషన్ సంయుక్తంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా పారిశ్రామిక వేత్తగా ఎదిగిన , ఉత్తమ ఉపాధ్యాయురాలు మేచినేని సుభాషిని కి చందానగర్ ,హుడా కాలనీలో ఆదర్శ మహిళ అవార్డును ప్రధానం చేశారు. శేరిలింగంపల్లి రచయితల సంఘం అధ్యక్షులు డాక్టర్ మోటూరి నారాయణరావు అధ్యక్షతన జరిగిన ఆత్మీయ సత్కార సభకు హొముఖ్య అతిథిగా హాజరైన ప్రపంచ ప్రఖ్యాత మోటివేషనల్ స్పీకర్ హొడాక్టర్ ఆలపాటి మాట్లాడుతూ.. మహిళలు ఆర్థిక స్వావలంబన దిశగా పయనించాలని అందుకు ఆత్మస్థైర్యమే ఆయుధం కావాలని ఆయన అన్నారు. జీవితంలో పెను సవాళ్ళను ఎదుర్కొంటూ విజయం సాధించిన హొవ్యక్తులను ఆదర్శంగా తీసుకోవాలన్నారు.ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్ ,సినీ గాయకుడు హొరవి వర్మ మాట్లాడుతూ.. జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగడం అంత సులువైన పని కాదని అందుకు ఆత్మవిశ్వాసం, ధైర్యం, అంకితభావం అవసరమన్నారు. అన్నీ ఉన్నా జీవితంలో ఏమి సాధించలేని మహిళలు ఎందరో ఉన్నారని వారందరికీ. భిన్నంగా సుభాషిణి హొఏడుపదుల ఏళ్లు నిండినా ఎందరికో ఉ పాధి కల్పించటం అభినందనీయమన్నారు..ఈ కార్యక్రమంలో భాగంగా.. ఉపాధ్యాయురాలు, ప్రముఖ పారిశ్రామికవేత్త, హొమేచినేని సుభాషిణికి శేరిలింగంపల్లి రచయితల సంఘం, తెలుగు వెలుగు సాహిత్య వేదిక,ఎస్ వీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హొఆదర్శ మహిళ అవార్డు ను డాక్టర్ ఆలపాటి, ప్రముఖ సినీ నేపథ్య గాయకుడు, మ్యూజిక్ డైరెక్టర్ రవి వర్మ చేతుల మీదుగా ప్రధానం చేశారు . ఈ కార్యక్రమంలో సుప్రసిద్ధ హొకవులు వసీరా.. పత్తిపాక సురేందర్, శేరిలింగంపల్లి రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ రవీంద్ర బాబు అరవా, కార్యవర్గ సభ్యురాలు సుమ చంద్ర, వనజ ప్రియ, కుటుంబ సభ్యులు వేణు, కీర్తన తదితరులు పాల్గొన్నారు.

# రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న )9వ వర్ధంతి సభను జయప్రదం చేయండి

## పేర్ల నాగయ్య సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ తుంగతుర్తి డివిజన్ కార్యదర్శి




నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి మార్చి 7:
అజ్ఞాత సూర్యుడు, ప్రజాపంథా సిద్ధాంతకర్త కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న) 9వ వర్ధంతిని జయప్రదం చేయాలని సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ తుంగతుర్తి డివిజన్ కార్యదర్శి పేర్ల నాగయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం తుంగతుర్తి మండల కేంద్రంలోని కామ్రేడ్ దుబ్బాక సంజీవరెడ్డి విజ్ఞాన కేంద్రంలో వర్ధంతి సభ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామ్రేడ్ రవన్న 50 ఏళ్ల తన ఉ ద్యమ ప్రస్థానంలో ప్రజా ఉద్యమాల కోసం ఎన్నో త్యాగాలు చేశారని కొనియాడినారు. కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి, గద్దం వెంకట్రామయ్య,పొట్ల రామనర్సయ్య లతో కలిసి విప్లవోద్యమం నిర్మించడంలో క్రియాశీలక పాత్ర పోషించాడని అన్నారు.ఖమ్మం,వరంగల్, కరీంనగర్,గోదావరి జిల్లాలలో అటవీ ఉద్యమాన్ని నిర్మించడంలో, ప్రతిఘటన దళాల సంరక్షణ బాధ్యతలు స్వీకరించి, ప్రజా పోరాటాలు తీవ్రతరం చేయుట కోసం కృషి చేశాడని కొనియాడినారు. విప్లవోద్యమ నిర్మాణంలో ఎదురైన అతివాద, మితవాద,అవకాశవాద రాజకీయాలను ఎండ గడుతూ, సరి అయిన ప్రజాపంథా నిర్మాణం కోసం తీవ్రంగా కృషి చేసినాడు అని కొనియాడినారు. కామ్రేడ్ బత్తుల వెంకటేశ్వరరావు తో మొదలైన తన విప్లవ ప్రస్థానం తన చివరి శ్వాస వదిలే వరకు కొనసాగించిన మహోన్నత వ్యక్తి అని కొనియాడినారు. అలాంటి ఈ విప్లవ వీరుని స్మరిస్తూ, ఆయన ఆశయాలను ముందుకు తీసుకపోవడం కోసం, ఈనెల తొమ్మిదవ తేదీన ఖమ్మంలో పెద్ద సదస్సు నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమానికి ప్రజలు ప్రజాస్వామిక వాదులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వేర్పుల లక్ష్మయ్య,పివైఎల్ జిల్లా నాయకులు వేర్పుల పరుశురాం, టియుసిఐ నాయకులు మామిడి సుధాకర్, అరుణోదయ నాయకులు రాయిల రాజ్ కుమార్, పార్టీ నాయకులు ఎరసాని అంజయ్య,దొంతమల్ల రమేష్, కమటం బుచ్చాలు, కమటం వెంకన్న, వేర్పుల శంకర్, ముజ్జిగ వెంకటేశ్వర్లు, చెలిమల కర్రయ్య, నవీన్, ఉప్పుల సోమయ్య, మద్దెల గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

# గర్భస్థ శిశువులపై కూడా కొనసాగుతున్న పురుషాధిపత్య భావజాలాన్ని నిర్మూలిద్దాం

## సూర్యాపేటలో జరిగే అంతర్జాతీయ మహిళా దినోత్సవ సభను జయప్రదం చేయండి

## పేర్ల మల్లమ్మ పిఓడబ్ల్యు తుంగతుర్తి డివిజన్ నాయకురాలు



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి మార్చి 7: గర్భస్థ శిశువుల పై కూడా కొనసాగుతున్న పురుషాధిపత్య భావజాలాన్ని నిర్మూలిద్దామని ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యు) తుంగతుర్తి డివిజన్ నాయకురాలు పేర్ల మల్లమ్మ అన్నారు. మార్చి 1వ తేదీ నుండి 8వ తేదీ వరకు జరుగుతున్న శ్రామిక మహిళ దినోత్సవం లో భాగంగా ఈరోజు నాగరం మండలంలోని పసునూరు గ్రామంలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పురుషాధిపత్య భావజాలం అన్ని రంగాలలోని మహిళలపై కొనసాగుతుందని ఆవేదన చెందారు. అది చివరికి గర్భస్థ శిశువుల పై కూడా కొనసాగుతుందని,అందులో భాగంగానే లింగ నిర్ధారణ పరీక్షలు చేసి బాలికలను గర్భంలోనే అంతం చేస్తున్నారని ఆవేదన చెందారు. దేశ జనాభాలో వెయ్యి మంది పురుషులకు 942 మంది మహిళలు ఉండటమే దీనికి ప్రత్యక్ష నిదర్శనం అన్నారు. ఈ విధానం సమాజ అభివృద్ధికి గొడ్డలి పెట్టు లాంటిదని ఆమె హెచ్చరించారు. శ్రామిక వర్గం మహిళలపై శ్రమ దోపిడీ, లైంగిక దోపిడీ జరుగుతుండగా, అభివృద్ధి చెందిన వారమని చెప్పుకునే వారిలో అత్యధిక భాగం లింగ నిర్ధారణ ద్వారా శిశు హత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన చెందారు. అభివృద్ధి చెందిన టెక్నాలజీని ఉపయోగించుకొని లింగ నిర్ధారణ పరీక్షల ద్వారా భ్రూణ హత్యలకు పాల్పడడం అంటే అది పురుష ఆదిపత్య భావజాలానికి పరాకాష్ట అని అన్నారు.అందుకని అన్ని రంగాలలో కొనసాగుతున్న పురుషాధిపత్య భావజాలాన్ని వ్యతిరేకిస్తూ మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని, శ్రామిక వర్గ మహిళా దినోత్సవంగా, లింగ నిర్ధారణ పరీక్షలు జరగని నవ సమాజాన్ని నిర్మించుకునే దిశగా పోరాటాలు కొనసాగిద్దామని ఆమె ప్రజలకు పిలుపునిచ్చారు.అదే విధంగా రేపు సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగే మహిళల ప్రదర్శన,సభలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో వేర్పుల కమలమ్మ,తులసమొగ్గ వెంకటమ్మ, వేర్పుల ఉప్పలమ్మ, ఎస్.కె రజియా, ఎస్కే యాకూబ్ బి, మద్దెల పద్మ తదితరులు పాల్గొన్నారు.

# వరద ముంపు సమస్య నుండి శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు : కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : డివిజన్ అభివృద్ధిలో ఎలాంటి ఆటంకాలు లేకుండా ముందుకు పోతున్నామని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. నల్లగండ్ల చెరువు నుండి బిహెచ్ఇఎల్ చౌరస్తా ఇండియన్ గ్యాస్ గోడౌన్ నాలా వరకు ఎస్ఎన్డిపి అండర్ హెచ్ సిటీలో భాగంగా రూ. 28 కోట్లు 45 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా చేపడుతున్న ఓపెన్ డ్రైన్ ఆర్ సి సి బెడ్, సైడ్ వాల్స్ నిర్మాణం పనులను శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గారు మాట్లాడుతూ.. నాలాల విస్తరణ పనులతో లోతట్టు ముంపు ప్రాంతాలకు శాశ్వత ఉపశమనం అని అన్నారు. ఆర్ సి సి బాక్స్ డ్రైన్ పనులను త్వరితగతిన పూర్తి చేసి రాబోయే వర్షాకాలంలోపు పరిసర ప్రాంతావాసులకు అందుబాటులోకి తీసుకువచ్చేలా కృషి చేస్తున్నామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, కాంట్రాక్టర్ నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



శాంతినగర్ ప్రాథమిక పాఠశాలలో సుపరిపాల దినోత్సవ వేడుకలు



నాగారం ప్రాథమిక పాఠశాలలో సబర్బాల దినోత్సవం వేడుకలు

నాగారం, నమస్తే హైదరాబాద్ :(మార్చి 07) నాగారం గ్రామ ప్రాథమిక పాఠశాల మరియు మండల పరిధిలోని శాంతినగర్ గ్రామం ప్రాథమిక పాఠశాల లలో శుక్రవారం విద్యార్థులే ఉపాధ్యాయులై, అధికారులుగా ప్రజాప్రతినిధులుగా విధులు నిర్వహించి స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొని అందరినీ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా శాంతినగర్ ప్రాథమిక పాఠశాల స్వపరిపాలన దినోత్సవ కార్యక్రమానికి మండల విద్యాధికారి వాసం ప్రభాకర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులలో దాగివున్న ప్రతిభను వెలికి తీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు. విద్యార్థులు చిన్నతనం నుండే నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని,కృషి పట్టుదల ఉంటే సాధించలేనిది ఏది ఉండదని అన్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వర్దేల్లి శైలజ, ఉపాధ్యాయులు ప్రసన్న లక్ష్మి, మంజుల, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ వలి,అక్బర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రీయ విద్యాలయాల్లో ఒకటో తరగతి అడ్మిషన్లు..

దేశవ్యాప్తంగా ఉన్న అన్ని రాష్ట్రాల్లోని కేంద్రీయ విద్యాలయాల్లో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి ఒకటో తరగతి నుంచి 11వ తరగతి వరకు ప్రవేశాలకు సంబంధించి అడ్మిషన్ నోటిఫికేషన్ కేంద్రీయ విద్యాలయ సంఘటన్ (కేవీఎస్) విడుదల చేసింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు, వాటి అనుబంధ సంస్థలు, రక్షణ రంగ సంస్థల్లో పనిచేస్తున్నవారి పిల్లలు, తల్లిదండ్రులకు ఏకైక సంతానంగా ఉన్న బాలికలకు తొలి ప్రాధాన్యం ఉంటుంది. ఎలాంటి ప్రవేశ పరీక్ష ఉండదు. అర్హత ఉన్న వారు ఎవరైనా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.కేంద్రీయ విద్యాలయాల్లో 1 నుంచి 11వ తరగతి వరకు ప్రవేశాలకు సంబంధించి ఎస్సీ అభ్యర్థులకు 15 శాతం, ఎస్టీ అభ్యర్థులకు 7.5 శాతం, ఓబీసీ అభ్యర్థులకు 27 శాతం, దివ్యాంగులకు 3 శాతం చొప్పున సీట్ల రిజర్వేషన్ ఉంటుంది. అన్ని కేంద్రీయ విద్యాలయాలకు ఇది వర్తిస్తుంది. ఒకటో తరగతిలో ప్రవేశం పొందాలనుకునే విద్యార్థులకు మార్చి 31 నాటికి వయసు 6 నుంచి 8 ఏళ్ల మధ్య ఉండాలి. రెండో తరగతి ప్రవేశానికి 7-9 ఏళ్ల మధ్య, మూడు, నాలుగో తరగతులకు 8-10, 5వ తరగతికి 9-11, ఆరుకు 10-12, 7వ తరగతికి 11-13, 8వ తరగతికి 12-14, 9వ తరగతికి 13-15, 10వ తరగతికి 14-16 ఏళ్ల మధ్య నిర్దేశించిన మేరకు తప్పనిసరిగా వయోపరిమితి ఉండాలి. రిజర్వ్డ్ కేటగిరీ విద్యార్థులకు ప్రభుత్వ నిబంధనల మేరకు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది. ఒక్కో కేంద్రీయ విద్యాలయలో తరగతికి రెండు సెక్షన్లు ఉంటాయి. ప్రతి సెక్షన్‌కు 40 చొప్పున సీట్లు ఉంటాయి. రెండు సెక్షన్లు ఉండటంతో ప్రతి కేంద్రీయ విద్యాలయలో ఒక్కో తరగతికి 80 మందికి ప్రవేశం అవకాశం ఉంటుంది.

ముఖ్య తేదీలు ఇవే..

1వ తరగతి ప్రవేశాలకు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ తేదీలు: మార్చి 1 నుంచి మార్చి 21 వరకు

ఒకటో తరగతి తొలి ప్రొవిజినల్ జాబితా వెల్లడి తేదీ: మార్చి 25

రెండో ప్రొవిజినల్ జాబితా వెల్లడి తేదీ: ఏప్రిల్ 4

మూడో ప్రొవిజినల్ జాబితా వెల్లడి తేదీ: ఏప్రిల్ 7, 2025.

రెండు, ఆ పైతరగతుల్లో ఖాళీగా ఉండే సీట్ల భర్తీ ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లకు చివరి తేదీ: జులై 31, 2025.

రెండో తరగతికి ఎంపికైన వారి జాబితా వెల్లడి తేదీ: ఏప్రిల్ 17, 2025.

11వ తరగతి మినహా మిగతా తరగతులన్నింటిలో అడ్మిషన్లకు తుది గడువు: జూన్ 30, 2025.

# ఉపాధి హామి పనులను ఆకస్మిక తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ రాంబాబు



నాగారం, నమస్తే హైదరాబాద్ :(మార్చి 07) నాగారం మండల పరిధిలోని ఫణిగిరి గ్రామంలో ఉపాధి హామీ పనులను జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూలీల సంఖ్యను పెంచుతూ, పనిలో నాణ్యత పాటించాలని మరియు 100 రోజులు దగ్గరగా ఉన్న కుటుంబాలను గుర్తించి వంద రోజులు పూర్తి అయ్యేలా చూసుకోగలరని ఆదేశించడం జరిగింది. వేసవికాలం దృష్టిలో పెట్టుకొని సమయపాలన పాటిస్తూ పనులు చేయించాలని ఆదేశించడం జరిగింది. వారి వెంట తహసిల్దార్ బ్రహ్మయ్య, ఎంపీడీవో కే మారయ్య, ఏపీవో రవి, ఆర్ఐ అల్లావుద్దీన్, పంచాయతీ కార్యదర్శి సురేష్, ఈసి ముక్కంటి, టిఏ సురేష్, రామ్ నరేష్ తదితరులు ఉన్నారు.

# తాటికల్లు తాగిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్) దేవరుప్పుల మండలం మన్ పహాడ్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ దావుల వెంకన్న,విజయ కుమారుడు గణేష్,శరణ్య వివాహం గురువారం జరుగగా శుక్రవారం వారి ఇంటికి వచ్చి నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు.అనంతరం అభిమాని బిఆర్ఎస్ పార్టీ ఉద్యమకారుడు కోల సోమయ్య కంఠం గౌడ్ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కు తాటికల్లు పోసి తన అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో. బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి చింత రవి, మాజీ సర్పంచ్ వర్రి మధు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు,నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.



# పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ బహుకరణ




నాగారం, నమస్తే హైదరాబాద్ :(మార్చి 07) నాగారం మండలం ఫణిగిరి గ్రామంలో శుక్రవారం పాఠశాలలో చదువుకున్న 2003 -2004 పదవ తరగతి పూర్వ విద్యార్థి పండి నరేష్ (లాయర్) తండ్రి దశరథ ప్రస్తుతం పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఎగ్జామ్ ఫ్యాడ్స, కం పాక్సులు స్కేల్, పెన్ పెన్సిల్ అందజేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు ఎలాంటి ఒత్తిడి లేకుండా రాసి మంచి ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. విద్యార్థులు చదువులో అలాగే క్రీడల్లో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు మస్నూద్ హిందీ పండిట్ రమేష్ గ్రామ యువజన నాయకులు సంపతి నరసయ్య పంది వేణు ఎర్ర అశోక్ కొమిరె పవన్ పండి ప్రభాకర్ బోడ బాలు పండి నరేష్ పరశురాం మురళి అలాగే విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులు పరీక్షలను పండుగలాగా భావించాలి. డాక్టర్ ఆర్ శ్రీనివాస్ .




నమస్తే హైదరాబాద్ : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు డాక్టర్ ఆర్ .శ్రీనివాస్ ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారి ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్షల పైన అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. విద్యార్థులు చిన్నప్ప టి నుండి గత 9 సంవత్సరాలుగా పరీక్షలు రాసి పై తరగతులకు వచ్చుచున్నారు ఇప్పుడు పదవ తరగతి పరీక్షలు జరగబోతున్నాయి వాటికి ముందస్తు సన్నద్ధంగా ఉండి పండగలాగ సంతోషంగా పరీక్షలు వ్రాయాలని తెలియపరిచారు. వారికి కొన్ని ఎగ్జామ్ టిప్స్ ను తెలియపరిచారు. విద్యార్థులు తాము ఎంచుకున్న లక్ష్యాలను చేరేందుకు క్రమశిక్షణతో, ఆత్మవిశ్వాసంతో, కృషి, పట్టుదలతో కీర్తిశేషులు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం గారిని ఆదర్శంగా తీసుకొని ఉన్నతంగా రాణించాలని డాక్టర్ ఆర్ .శ్రీనివాస్ ప్రభుత్వ వైద్యాధికారి ఇంపాక్ట్ ఫౌండేషన్ ట్రైనర్ వ్యక్తిత్వ వికాసం పరీక్షల్లో ఆత్మవిశ్వాసం కల్పించడం జరిగింది.. ఉదయము నాలుగున్నర గంటలకు బ్రహ్మీ ముహూర్తంలో నిద్ర లేసి కళ్ళు శుభ్రంగా చల్లటి నీటితో కడుగుకొని ఇష్టంగా చదువు కొనవలెను. మరియు బాగా గుర్తు ఉండడానికి మూడు %=% ఆర్ పద్ధతి పాటించాలి.1 ఆర్. రీడింగ్ చదువుట 2. ఆర్ . రీకాలెక్టింగ్ తిరిగి మననం చేసుకుంటా,3. ఆర్. రిరై టింగ్ తిరిగి రాయడం. ఈ పద్ధతి పాటించడం మనం చదివింది బాగా గుర్తు ఉంటుంది అని తెలిపారు. విద్యార్థులు ఒకరి చదివింది ఒకరికి చెప్పడం వలన బాగా గుర్తుంటుంది అని తెలియపరిచారు.3 ఆహారం విద్యార్థులు పరీక్ష ల సమయంలో సాత్విక ఆహారము తీసుకొనవలెను ద్రవఆహారము తృణధాన్యాలు, సీజన్లో లభించే పండు తీసుకొనవలెను..4. నిద్ర. రోజుకు (7: 8 ) ఏడు ఎనిమిది గంటలు తప్పకుండా నిద్రపోవాలి. ఈ కార్యక్రమంలో శ్రీమతి శాంతి హెడ్మాస్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని మెమొరీ బూస్టర్ బ్రహ్మీ రసాయనం విద్యార్థిని విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది ఉపాధ్యాయులు ఆయుష్ సిబ్బంది వెంకటరమయ్య యోగా టీచర పాల్గొన్నారు,,

# మానసిక రోగులకు నిత్యం అన్నదానం చేస్తున్న స్వామి వివేకానంద చారిటబుల్ టివి ట్రస్ట్ చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి.




నమస్తే హైదరాబాద్ :
మాచర్ల ఆర్టీసీ బస్టాండ్ లో నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా ఒక మానసిక వికలాంగురాలికి అన్నదానం చేస్తున్న స్వామి వివేకానంద టీవీ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి. స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ మాచర్ల వారి ఆధ్వర్యంలో మానవసేవయే, మాధవసేవ అన్న భగవాన్ శ్రీ రామకృష్ణ పరమహంస గారి స్ఫూర్తితో, దివ్య జనని శ్రీ శారదా మాత గారి స్ఫూర్తితో మరియు స్వామి వివేకానంద గారి స్ఫూర్తితో గత పది సంవత్సరముల నుండి మాచర్ల పట్టణంలోని బస్టాండ్ ,రైల్వే స్టేషన్, దేవాలయాలు, చర్చిలు, మసీదు దగ్గర ఉన్నటువంటి అన్నార్తులకు, అనాధలకు, యాచకులకు, వృద్ధులకు ఉచిత నారాయణ సేవలో భాగంగా దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రతిరోజు మెట్టు గోవిందరెడ్డి స్వయంగా వారి వద్దకే వెళ్లి ప్రతిరోజు మూడు పూటలా అన్నదానం చేయటం ఒక మహా యజ్ఞం గా, మహోన్నతమైన కార్యక్రమముగా ప్రజలు భావిస్తున్నారు. గత పది సంవత్సరాల నుండి దాతల యొక్క సహాయ, సహకార ములతో మరియు కొంత తన సొంత డబ్బుతో ఈ నిత్య అన్నదాన కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా కొనసాగిస్తున్నట్లు మెట్టు గోవిందరెడ్డి తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇదేవిధంగా ఈ నిత్య అన్నదాన కార్యక్రమాన్ని కొనసాగిస్తానని దాతలు సహాయ సహకారాలు అందించిన, అందించకపోయిన సరే తన సొంత డబ్బుతోనైనా సరే ఈ మహోత్తరమైన ఉచిత నారాయణ సేవా కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా కొనసాగిస్తానని మెట్టు గోవిందరెడ్డి తెలిపారు .

# నేడు విద్యుత్ సరఫరా అంతరాయం

ఘట్కేసర్ మార్చ్ 7(నమస్తే హైదరాబాద్)మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండలం, పోచారం మున్సిపల్ పరిధిలో శనివారం (08.03.25) పోచారం ఏఈ ప్రదీప్ తెలిపిన ప్రకారం ఉదయం 1100 నుండి 1130 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు రేణుక ఎల్లమ్మ, మక్త విలేజ్, సాయి శ్రీ గార్డెన్, విఠలేశ్వర కాలనీ, కొర్రంలో గ్రామపంచాయతీ, వెంకటాపురం గ్రామపంచాయతీ, తెనుగుడం విలేజ్, 2 బి హెచ్ కే మధ్యాహ్నం1300 నుండి 1330 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు ఇన్ఫోసిస్ హాస్టల్, సరినియా హిల్స్, శివాలయం టెంపుల్ ఏరియా, పోచారం విలేజ్, అన్న నగర్, టు బిహెచ్కె నాగారం, టీవీ కన్స్ట్రక్షన్స్, అగపే ఆర్ఫనేజ్. మధ్యాహ్నం1400 నుండి 1430 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు పోచారం విలేజ్, డాక్టర్స్ కాలనీ, విజయ సాయి ఎంక్లేవ్. మధ్యాహ్నం1500 నుండి 1530 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు ఆర్జికే బ్లాక్, ఆర్ఎన్ఆర్ హైట్స్, మయూరి డెవలపర్స్, సాయి నగర్, ఎమరెల్డ్ హైట్స్, సూర్య నగర్. విద్యుత్ అంతరాయం కి చింతిస్తూ, ప్రజలు సహకరించగలరు.

# ఇనుప రాతి గట్లు రెండు రోజుల నుండి తగలబడుతున్న పట్టించుకోని ఫారెస్ట్ అధికారులు



ధర్మసాగర్ మార్చి 7 నమస్తే హైదరాబాద్ హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం దేవునూరు గ్రామ పరిధిలో ఉన్న ఇనపరాతి గట్లలో భారీ అగ్ని ప్రమాదం జరిగింది సుమారు నాలుగువేల ఎకరాలుగా ఉన్న ఇనుపరతి గట్లు ఇప్పటికే చాలా ధ్వంసం అయింది అడవి సంపదను కాపాడడం కోసం ఫారెస్ట్ డి ఎఫ్ ఓ , ఎఫ్ఆర్ఓ కి స్థానికులు సమాచారం అందించిన ఎలాంటి స్పందించడం లేదు కనీసం ఫారెస్ట్ అధికారులు ఎండాకాలం వస్తుందని ప్రజలకు కనీస అవగాహన కల్పించడం లేదు దీనిపై వెంటనే ప్రభుత్వం స్పందించాలి అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

# మాధవరెడ్డి 25వ వర్ధంతిలో పాల్గొన్న కుటుంబ సభ్యులు



ఘట్కేసర్ మార్చ్ 7 (నమస్తే హైదరాబాద్)మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని దివంగత ఆంధ్ర ప్రదేశ్ మాజీ మంత్రి మాధవరెడ్డి స్థూపం వద్ద ఎలిమినేటి మాధవరెడ్డి కుటుంబ సభ్యులు ఉమా మాధవరెడ్డి తనయుడు యాదాద్రి భువనగిరి జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ రెడ్డి, ఆయన స్థూపం వద్ద పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కుటుంబ సభ్యులు మాధవరెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కి చేసిన మంచి పనులను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మెట్టు శ్రీనివాస్ రెడ్డి బీబీనగర్ ప్యాక్స్ చైర్మన్, కాటపల్లి గోపాల్ రెడ్డి బీబీనగర్ మండల మాజీ ఎంపీపీ, బొక్క మోహన్ రెడ్డి, మహేష్ గౌడ్, మాధవ్ రెడ్డి తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

# దాద్రా నగర్ హహేలికి ప్రధాని మోదీ వరాలజల్లు.. రూ.2580 కోట్ల పనులకు శ్రీకారం

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కేంద్ర పాలిత ప్రాంతం దాద్రా నగర్ హవేలిలో పర్యటించారు. ఈ సందర్భంగా రూ.2580 కోట్ల అభివృద్ధి పనులను మోదీ ప్రారంభించారు. సిల్వాసాలో రూ. 460 కోట్ల నిధులతో నిర్మించిన నమో ఆస్పత్రిని ప్రారంభించారు మోదీ. ఈ ప్రాంతంలో ఉన్న ఆదివాసీలకు నమో ఆస్పత్రి ఎంతో ఉపయోగంగా ఉంటుంది.దాద్రా-నాగర్ హవేలీ చేరుకున్న ప్రధాని మోదీకి ప్రజల నుంచి అపూర్వ స్వాగతం లభించింద. సిల్వాసాలో, ప్రధానమంత్రి మోదీ కేంద్రపాలిత ప్రాంతం కోసం రూ. 2,580 కోట్లకు పైగా విలువైన అనేక అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు. అనంతరం నమో ఆసుపత్రిని ప్రధానమంత్రి ప్రారంభించారు. ప్రభుత్వ విభాగాలు, సంస్థల్లో కొత్తగా నియమితులైన వారికి నియామక పత్రాలను కూడా అందజేశారు. దీని తరువాత, ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తూ, మన రాష్ట్రం ఆధునిక గుర్తింపుతో ఉద్భవిస్తోందని అన్నారు. సిల్వస్సా అన్ని ప్రాంతాల ప్రజలు నివసించే నగరంగా మారింది. దాద్రా %-% నాగర్ హవేలీలలో కొత్త అవకాశాలు ఎంత వేగంగా అభివృద్ధి చెందాయో ఇక్కడి విశ్వనగర వాతావరణం చూపిస్తుందన్నారు ప్రధాని.

చాలా సంవత్సరాల తర్వాత ఇక్కడికి వచ్చే అవకాశం పొందానని ప్రధాని మోదీ అన్నారు. గతంలో సిల్వస్సా, మొత్తం దాద్రా %-% నాగర్ హవేలీ, డామన్-డయ్యూ చాలా భిన్నంగా ఉండేవన్నారు. సముద్ర తీరంలోని ఈ చిన్న ప్రదేశంలో ఏమి జరుగుతుందో అని ప్రజలు కూడా అనుకునేవారు. కానీ ఇక్కడి ప్రజల సామర్థ్యాలపై నమ్మకం ఉంది. అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న వారందరికీ అభినందనలు అంటూ ప్రధాని పేర్కొన్నారు. ఈ అభివృద్ధి ప్రచారంలో భాగంగా, ఇక్కడ అనేక ప్రాజెక్టులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు జరిగాయని ప్రధాన మంత్రి మోదీ అన్నారు. మౌలిక సదుపాయాలు, కనెక్టివిటీ, ఆరోగ్య సంరక్షణ, విద్య మరియు పర్యాటకం వంటి ప్రతి రంగానికి సంబంధించిన అనేక ప్రాజెక్టులు ఈ ప్రాంత అభివృద్ధిని మరింత వేగవంతం చేస్తాయన్నారు. ఇక్కడ కొత్త అవకాశాలను సృష్టిస్తాయని ప్రధాని అన్నారు.దాద్రా %-% నాగర్ హవేలీ, డామన్-డయ్యూ%ా% ఈ రాష్ట్రాలు మనకు గర్వకారణం, మన వారసత్వం కూడా అని ప్రధాని మోదీ అన్నారు. అందువల్ల, ఈ రాష్ట్రాన్ని ఒక నమూనా రాష్ట్రంగా మారుస్తున్నామన్నారు. ఇది మొత్తం అభివృద్ధికి ప్రసిద్ధి చెందింది. ఒక దేశం-ఒక రేషన్ కార్డు ప్రతి వ్యక్తికి ఆహారాన్ని హామీ ఇచ్చింది. జల్ జీవన్ మిషన్ ద్వారా ప్రతి కుటుంబానికి స్వచ్ఛమైన తాగునీరు చేరుతోంది. భారత్‌నెట్ ద్వారా డిజిటల్ కనెక్టివిటీ బలపడిందని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ప్రధానమంత్రి జన్ ధన్ యోజన ప్రతి కుటుంబాన్ని బ్యాంకింగ్ సేవలకు అనుసంధానించిందని, ప్రతి లబ్ధిదారుడు ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన ప్రయోజనాలను పొందుతున్నారని ప్రధాని మోదీ అన్నారు.

# సావిత్రి బాయి పూలే వారసురాలు డాక్టర్ రజిని రుద్రమ



- సావిత్రమ్మ ఆశయ సాధనే ధ్యేయంగా ముందుకు మహిళల ఆర్థికాభివృద్ధికి ఎనలేని కృషి
- క్రాంతిజ్యోతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళలకు ఉపాధి అవకాశాల కల్పన
- మహిళా సాధికారతలో భాగంగా నిర్వహించే కార్యక్రమాల్లో ఎన్నో అవమానాలు,ఆటుపోట్లు

**నమస్తే హైదరాబాద్ :** భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు,సామాజిక వేత్త సావిత్రి బాయి పూలే వారసురాలుగా డాక్టర్ రజిని రుద్రమ ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ నిత్యం సావిత్రి బాయి పూలే అడుగుజాడల్లో నడుస్తున్నారనడంలో ఎలాంటి సందేహం లేదు. సావిత్రమ్మ ఆశయ సాధనే ధ్యేయంగా డాక్టర్ రజిని రుద్రమ ముందుకు సాగుతూ మహిళా సాధికారత దిశగా అనేక కార్యక్రమాలు చేపడుతూ ప్రజల మన్ననలు పొందుతూ రజిని రుద్రమ ప్రజల మన్ననలు పొందుతున్నారు.ఎన్నో ఆటుపోట్లు అవమానాలు ఎదుర్కొని సమాజంలో స్త్రీలకు తగిన గుర్తింపు తెచ్చేందుకు కృషి చేసిన సావిత్రి బాయి పూలేను ఆదర్శంగా తీసుకొని డాక్టర్ రజిని రుద్రమ సావిత్రమ్మ బిరుదునే తను క్రాంతిజ్యోతి మహిళా సాధికారత స్వచ్ఛంద సేవా సంస్థను నెలకొల్పి పల్లెల్లో వుండే మహిళలు,యువతుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపుతూ వారి కాళ్లపై వారు నిలబడే విధంగా ఉపాధి అవకాశాలు కల్పిస్తూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు పొందారు.గ్రామీణ ప్రాంత మహిళలు,యువతులు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకుగాను గ్రామాల్లో ఉచితంగా కుట్టు శిక్షణ తరగతులు నిర్వహించి వివిధ సంస్థలకు యూనిఫామ్స్ కుట్టే విధంగా మహిళలను, యువతులను ప్రోత్సహిస్తూ మహిళా సాధికారత దిశగా కృషి చేశారు.కరోనా మహమ్మారి విజృంభిస్తున్న సమయంలో కేంద్ర ప్రభుత్వం విధించిన లాక్ డౌన్ కారణంగా ఎంతోమంది ఉపాధి కోల్పోయి దుర్భర జీవితాలను గడుపుతున్న తీరును నిశితంగా పరిశీలించి ఆయా ప్రాంతాలను పర్యవేక్షించిన రజిని రుద్రమ ప్రైవేట్ ఉపాధ్యాయురాలిగా తనకు వచ్చే వేతనాన్ని సైతం వెచ్చిస్తూ నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసి తన ఉదారతను చాటుకున్నారు. అదేవిదంగా నాటి నుండి నేటి వరకు తన కుటుంబ అవసరాలకంటే నిరుపేదలకు సేవ చేయడమే తన లక్ష్యంగా మార్చుకొని తెలంగాణ,ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర,ఒడిస్సా రాష్ట్రాలలోని మహిళలకు చేయూతను అందిస్తూ క్రాంతిజ్యోతి రుద్రమగా పేరుగాంచారు.మహిళా సాధికారత లక్ష్యంగా ఏర్పాటు చేసిన తన స్వచ్ఛంద సంస్థ ద్వారా మహిళలకు ఎంతోకొంత ఉపాధి కల్పించాలని తపించిన తరుణంలో ఎన్నో అవమానాలు, ఆటుపోట్లు ఎదుర్కొని అనేక ఇబ్బందులు పడ్డా మొక్కవోని దీక్షతో మహిళా సాధికారతే లక్ష్యంగా తన వంతు కృషి చేస్తూ తన లక్ష్యాన్ని చేరుకోవడంలో ఐప్పటికి నిమగ్నం అయ్యారు. అవమానాలు ఆటుపోట్లే ఆశీర్వాదాలుగా మలుచుకొని ప్రజల పై తనకున్న మమకారాన్ని చాటుకోవడంలో ఏ మాత్రం వెనుకాడక తన మనవత్వాన్ని చాటుకుంటున్న రజిని రుద్రమను పలు సంస్థలు వివిధ రకాల అవార్డులు అందజేసి, డాక్టరేట్ పట్టాను సైతం అందజేశారు.మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని దృఢ సంకల్పంతో ముందుకు సాగుతూ అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడంమే కాకుండా సామాజిక బాధ్యతగా ప్రభుత్వ కార్యక్రమాలలో మహిళలను భాగస్వాములు చేస్తూ తను సావిత్రి బాయి పూలే ఆశయాలను కొనసాగిస్తున్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా డాక్టర్ రజిని రుద్రమ చేస్తున్న సేవలను ప్రజలు గుర్తు చేసుకుంటున్నారు.సామాజిక సేవా కార్యక్రమాలే కాకుండా రాజకీయ పదవుల్లో సైతం మహిళలు పై చేయి సాధించాలనే విధంగా ఎంతో కృషి చేస్తూ రాజకీయంగా కూడా తనకంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని పొందారు.

# మృతుడి కుటుంబానికి పీఏసిఎస్ చైర్మన్ రాజేష్ ఖన్నా పరామర్శ

## మృతుడి పార్థివదేహానికి నివాళులు



**నమస్తే హైదరాబాద్ :** మృతుడి కుటుంబాన్ని వర్దన్నపేట పీఏసిఎస్ చైర్మన్ రాజేష్ ఖన్నా పరామర్శించారు. వర్దన్నపేట మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన కనూరు కుమారస్వామి శుక్రవారం అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న పీఏసిఎస్ చైర్మన్ రాజేష్ ఖన్నా మృతుడి స్వగృహణికి చేరుకొని పార్థివదేహనికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు.ఈ కార్యక్రమంలో కదం మహేందర్,దామెరగాని స్వామి, దేవరాజ్,కమ్మగోని రవి,ఆంజనేయులు,గ్రామ పెద్దలు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# అంధ విద్యార్థులతో సైన్స్ ఫేర్ నిర్వహించడం అభినందనీయం

## కేయూ పాలక మండలి సభ్యురాలు డాక్టర్ అనితా రెడ్డి



**నమస్తే హైదరాబాద్ :** అంధ విద్యార్థులతో సైన్స్ ఫేర్ నిర్వహించడం అభినందనీయమని కేయూ పాలక మండలి సభ్యురాలు డాక్టర్ అనితా రెడ్డి అన్నారు.శుక్రవారం వరంగల్ ఆటోనగర్ లోని లూయిస్ ఆదర్శ అంధుల పాఠశాలలో అంద విద్యార్థులతో సైన్స్ ఫేర్ విజన్ ఎంపవర్ ఆర్గనైజేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాతీయు విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యురాలు,వరల్డ్ వైడ్ కన్జుమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ నేషనల్ వైస్ చైర్మన్ డాక్టర్ కే అనితా రెడ్డి, గౌరవ అతిథిగా ఫాదర్ జెరోమ్ విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.సైన్స్ ఫేర్ (సైన్స్, మ్యాథ్స్ ఎక్సపర్మెంట్,కల్చరల్ యాక్టివిట్స్ లో స్వయంగా విద్యార్థులతో ప్రదర్శించారు.పిల్లలు తయారు చేసిన ఎక్సపర్మెంట్స్ పిల్లలను డాక్టర్ అనితా రెడ్డి అడిగి తెలుకున్నారు.తరువాత పిల్లలకు బహుమతులు,మెడల్స్ అతిథుల చేతుల మీదుగా అందించారు.ఈ సందర్భంగా డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ పేరుకు అంధులు అయినప్పటికీ వీరు మనో నేత్రములతో చూడగలరని,వీరి ప్రతిభ మాములు పిల్లలకు దీటుగా ఉండి ప్రదర్శనలు అబ్బురపరిచాయని అన్నారు.మాములు విద్యార్థులతో సైన్స్ ఫేర్ నిర్వహించడం గొప్ప కాదని అంధులైన పిల్లలు నిర్వహించడం చాలా గొప్ప విషయం అన్నారు. వీరిలో ప్రతిభను ప్రోత్సాహించాలని అన్నారు, ఇందులో భాగంగా గిర్మాజీపేట్ గవర్నమెంట్ హై స్కూల్ యాజమాన్యం,విద్యార్థులు అంద విద్యార్థులు చేసే ఎక్సపర్మెంట్స్ చూసి ఆనందభరితులు అయ్యారు.ఈ కార్యక్రమంలో ఫాదర్ జెరోమ్,అంధుల పాఠశాల నిర్వహకులు కళ్యాణి,మణి శంకర్,యాజమాన్యం విజన్ ఎంపవర్ ఆర్గనైజేషన్ టీమ్,విద్యార్థులు పాల్గొన్నారు.




# కోనారెడ్డి చెరువుని సర్వనాశనం చేసిందే బిఆర్ఎస్

- కబ్జాలపై చర్యలు తీసుకోకుండా ఆపిందెవరు?
- ఉన్నమాట మాట్లాడ్డానికి వార్డు సభ్యులుగా గెలవాలా..?
- ఎవరి స్థాయి ఏంటో వర్ధన్నపేట ప్రజలందరికి తెలుసు
- రైతుల రక్తం తాగిన వారే ప్రేమ ఒలకబోయడం విడ్డూరం
- భూ దందాలు చేసిన అక్రమార్కుల ఆరోపణలు సిగ్గ చేటు
- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ,యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం



**నమస్తే హైదరాబాద్ :** :గత పాలకుల అక్రమాలు,అన్యాయాలు ప్రజలకు చెప్పడానికి పదవులే కావాలనే సిద్ధాంతం బిఆర్ఎస్‌లో ఉందేమోగాని నిత్యం ప్రజల పక్షాన నిలిచే కాంగ్రెస్ పార్టీలో లేదనే విషయాన్ని బిఆర్ఎస్ నాయకులు గుర్తుంచుకోవాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పేర అడ్డగోలు అక్రమాలు చేసిన బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ పార్టీపై,పార్టీ నేతలపై చిల్లర మాటలు మాట్లాడడం సిగ్గు చేటన్నారు.వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలో వర్ధన్నపేటతో పాటు చుట్టు పక్క గ్రామాలకు జీవనాధారమైన కోనారెడ్డి చెరువును అక్షయపాత్రగా మార్చుకుని ప్రతి ఏడు కోట్ల రూపాయల కేటాయింపులు చేసి అభివృద్ధి పేర అడ్డగోలు పనులు చేసి కోట్ల రూపాయలు దండుకున్నారని ఆరోపించారు.మండలంలో ఆకేరు వాగుతో పాటు ఇతర ప్రాంతాల్లో చెక్‌డ్యాంలు నిర్మించినట్లు గొప్పలు చెప్పుకుంటున్న బిఆర్ఎస్ నాయకుడు వర్ధన్నపేట ఆకేరు వాగు వద్ద నిర్మించిన చెక్ డ్యాంను సరైన ప్రణాళికతో నిర్మించకపోవడం వలన ప్రతిసారి చెక్ డ్యాం పక్కన కోతకు గురౌతున్న పరిస్థితి బిఆర్ఎస్ నేతలకు కళ్లకు కనిపించడం లేదా....? అని విమర్శించారు.దాంతో పాటు బ్రిడ్జీలు నిర్మించామని గొప్పలు చెప్పుకుంటున్న నేతలు దమ్ముంటే ల్యాబర్తి గ్రామంలో ప్రారంభించిన బ్రిడ్జి పనులు ఒక్కసారి వెళ్లి చూసి రావాలని అన్నారు. కోనాపురం చెరువు కబ్జా చేసిన వారే మాట్లాడుతున్నారని చెబుతున్న బిఆర్ఎస్ నేతలు అధికారంలో ఉండగా ఆ కబ్జాదారులపై చర్యలెందుకు తీసుకోలేకపోయారో ప్రజలు సమాధానం చెప్పాలని సవాల్ చేశారు.కోనారెడ్డి చెరువును సర్వనాశనం చేసి కట్ట తెగేలా చేసి రైతుల మీద ప్రేమ ఒలకబోసే ముందు కోనారెడ్డి చెరువు తెగి వందల ఎకరాల్లో పంటను కోల్పవడమే కాకుండా ఇసుక మేటలు పెట్టి వ్యవసాయానికి పనికి రాకుండా తయారైన భూములకు సంబంధించిన రైతులను ఏ మాత్రం ఆదుకున్నారో దమ్ముంటే బయటపెట్టాలని సవాల్ విసిరారు.ధరణి పేర వేలాది ఎకరాల భూములను మాయం చేసి ఎస్సీ, ఎస్టీ ప్రజల భూములను అభివృద్ధి పేర లాక్కుని బీదల కడుపు కొట్టిన బిఆర్ఎస్ ప్రభుత్వంలో పాలకుల వద్ద చెంచాలుగా చెలామణి అయ్యే నేతలు అధికారం

# యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తిని నిర్వీర్యం చేస్తున్న మోడీ ప్రభుత్వం

- కేంద్ర ప్రభుత్వ కుట్రలను ప్రతిఘటించాలి
- యూజీసీ నూతన ముసాయిదాను వ్యతిరేకిస్తూ మార్చి 18న కేయూలో సదస్సు
- యూనివర్సిటీ విద్యార్థుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి
- పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ,ప్రధాన కార్యదర్శి అనిల్ సాయి బోలా





నమస్తే హైదరాబాద్ : :దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన యూజీసీ నూతన ముసాయిదా దేశ సమైక్య స్ఫూర్తికి పూర్తి విరుద్ధమని,ఇది భారత రాజ్యాంగం ఉమ్మడి జాబితాలోని విద్యారంగం పట్ల వివిధ రాష్ట్రాలకు కల్పించిన హక్కులను కాలరాయడమేనని
పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ,ప్రధాన కార్యదర్శి అనిల్ సాయిబోలా తెలిపారు.శుక్రవారం హనుమకొండ ప్రెస్ క్లబ్ లో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థుల ఐక్యత ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించి,కరపత్రాలు విడుదల చేశారు.ఈ సందర్భంగా పృథ్వీ,అనిల్ లు మాట్లాడుతూ పి.డి.యస్.యు తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో యూజీసీ నూతన ముసాయిదాను వ్యతిరేకిస్తూ మార్చి 18న కాకతీయ విశ్వ విద్యాలయంలో యూనివర్సిటీ విద్యార్థుల రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నామని తెలిపారు.బిజెపి ప్రభుత్వం దేశంలోని విద్యావేత్తలను, మేధావులను, ప్రజాస్వామిక వాదులను,వివిధ రాష్ట్ర ప్రభుత్వాలను సంప్రదించకుండా ఏకపక్షంగా విద్యారంగంలో దేశ వ్యతిరేక,రాజ్యాంగ వ్యతిరేక సంస్కరణలకు పూనుకుంటుందని తెలిపారు.ఆర్ఎస్ఎస్,సంఘ పరివార్ శక్తుల కనుసన్నల్లో విద్యా కాషాయీకరణే ధ్యేయంగా,దేశ లౌకిక వ్యవస్థ విచ్ఛిన్నమే లక్ష్యంగా దేశంలోని భిన్నత్వంలో ఏకత్వాన్ని దెబ్బతీసే కుట్రపూరిత చర్యలకు ఒడిగడుతున్నదని ఆరోపించారు.నూతన జాతీయ విద్యా విధానం 2020,యూజీసీ నూతన ముసాయిరా 2025 తీసుకువచ్చి విద్యార్థుల్లో కుల,
మత తత్వాలతో కూడిన మూఢత్వ భావాలను పెంపొందిస్తూ,ప్రశ్నించే తత్వాన్ని,ప్రజాస్వామిక, మానవీయ లక్షణాలను సమాధి చేయచూస్తున్నది. యుజిసి నూతన ముసాయిదా రాష్ట్ర యూనివర్సిటీల మనుగడను,స్వయం ప్రతిపత్తిని ప్రశ్నార్థకంగా మార్చుతున్నది. విశ్వవిద్యాలయాల్లోని వైస్ ఛాన్సలర్ (వి.సి)ల నియామక ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వాలకు, సెర్చ్ కమిటీలకు సంబంధం లేకుండానే రాష్ట్ర గవర్నర్లకు అప్పగించటం, విద్యారంగం పట్ల ఏమాత్రం బోధన అనుభవం లేని వారిని,వివిధ రంగాల్లోని బడా కార్పొరేట్ పారిశ్రామిక వ్యాపారవేత్తలను విసి లుగా నియమించుకునే వెసులుబాటును నూతన ముసాయిదాలో పొందుపరచడం తీవ్ర అభ్యంతరకరమని అన్నారు.ఇలాంటి సంస్కరణలు విశ్వవిద్యాలయాలను క్రమంగా స్వదేశీ,విదేశీ కార్పొరేట్ పెట్టుబడిదారులకు కుట్రపూరితంగా కట్టబెట్టే చర్యలని మండిపడ్డారు. మోడీ ప్రభుత్వం దేశంలోని విశ్వవిద్యాలయాల అభివృద్ధికి,నాణ్యమైన బోధన పరిశోధనలకు సరిపడ నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం వహిస్తుందని అన్నారు.మరోవైపు రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం నేటికీ విద్యారంగానికి విద్యాశాఖ మంత్రిని కేటాయించకుండా,గత మూడు సంవత్సరాల నుండి విద్యార్థులకు రావలసిన పెండింగ్ స్కాలర్షిప్స్ రియంబర్స్మెంట్ విడుదల చేయకుండా,యువతకు ఉద్యోగా నోటిఫికేషన్లు వేయకుండా,విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న టీచింగ్,నాన్ టీచింగ్ పోస్టుల భర్తీని పూర్తిగా విస్మరించింది.కాబట్టి విశ్వవిద్యాలయాలను కుట్రపూరితంగా నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల చర్యలను విద్యార్థి లోకం సంఘటితంగా ప్రతిఘటించి,విశ్వవిద్యాలయాల స్వయంప్రతి పత్తిని కాపాడుకోవాలని పిలుపునిస్తున్నాం. మార్చి 18న కె.యు లో జరిగే యూనివర్సిటీ విద్యార్థుల రాష్ట్ర సదస్సుకు ముఖ్య వక్తలుగా కేయూ రిటైర్డ్ ప్రొఫెసర్ కాత్యాయినీ విద్మహే, కేయూ ప్రొఫెసర్ వై.వెంకయ్య లు పాల్గొని ప్రసంగిస్తారని,అలాగే దేశంలోని వివిధ యూనివర్సిటీల నుండి పి.డి.ఎస్.యు. ప్రతినిధులు హాజరై ప్రసంగిస్తారని తెలిపారు.ఈ సదస్సుకు విద్యార్థులు,విద్యావేత్తలు,మేధావులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు,రాష్ట్ర నాయకులు పి.అనూష, కేయూ అధ్యక్షులు బి.బాలకృష్ణ,ప్రధాన కార్యదర్శి వి.కావ్య,జిల్లా నాయకులు గణేష్,యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.


# వరంగల్ పోలీస్ కమిషనరేట్ నూతన కమిషనర్ గా సన్ ప్రీత్ సింగ్




నమస్తే హైదరాబాద్ : వరంగల్ పోలీస్ కమిషనరేట్ నూతన పోలీస్ కమిషనర్ గా సన్ ప్రీత్ సింగ్ ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారి చేసింది.ప్రస్తుతం సూర్యాపేట జిల్లా ఎస్పీగా విధులు నిర్వహిస్తున్న సన్ ప్రీత్ సింగ్ 2011ఐపిఎస్ బ్యాచ్ కు చెందినవాడు.2012 సంవత్సరంలో ములుగు ఏఎస్పీ,వరంగల్ రూరల్ ఓఎస్డి గా పని చేశారు.అనంతరం ఎల్బి నగర్ డిసిపీ గాను,ఎస్పీగా జగిత్యాలలో పనిచేశారు.ప్రస్తుత వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా రామగుండం పోలీస్ కమిషనర్ గా బదిలీ అయ్యారు.

# వేసవి కాలంలో తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలి

## పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి



పరకాల,07మార్చి,క్రాంతిజ్యోతి:రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.శుక్రవారం పరకాల పట్టణంలోని ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయంలో మిషన్ భగీరథ,ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ రానున్న వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో అధికారులు పర్యటించి నీటి సదుపాయం కల్పించేందుకు కృషి చేయాలని,అలాగే ఓవర్‌హెడ్ ట్యాంకులను క్లీనింగ్ చేయడం,నీటి శుద్ధి నాణ్యత పరీక్షలను క్రమం తప్పకుండా నిర్వర్తించాలని అన్నారు.వేసవిలో నీటి కొరత ఏర్పడే అవకాశం ఉన్న ప్రాంతాలను ముందే గుర్తించి,అక్కడ నీటి సరఫరాను పర్యవేక్షించాలని,మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫర చేయాలన్నారు.వేసవిలో తాగునీటి సరఫరాలో అంతరాయం,సమస్యలు తలెత్తకూడదని అధికారులను ఆదేశించారు. తాగునీటి సమస్య ఉత్పన్నం కాకుండా సమగ్ర కార్యాచరణ ప్రణాళికలు రూపొందించి, అనుమతులు పొందుతూ పూర్తిస్థాయిలో మరమ్మతులు నిర్వహించాలన్నారు.

# ఎమ్మెల్యే నాగరాజు చేతుల మీదుగా డాక్టర్ ఠంయ్యాల శ్రీధరాచార్యులకు సన్మానం




నమస్తే హైదరాబాద్ : :డాక్టర్ ఠంయ్యాల శ్రీధరాచార్యుల కు వర్ధన్నపేట శాసనసభ్యులు కెఆర్ నాగరాజు చేతుల మీదుగా సన్మానం చేశారు.ట్రస్మా ఆరు జిల్లాల( వరంగల్,హన్మకొండ,జనగాం, ములుగు, జయశంకర్ భూపాల పల్లి,మహబూబా బాద్) సాంస్కృతిక,క్రీడా పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న వర్ధన్నపేట శాసన సభ్యులు కెఆర్ నాగరాజు మాట్లాడుతూ క్రీడలు,సాంస్కృతిక పోటీలు మానసిక వికాసానికి తోడ్పడతాయని అన్నారు.ఈ కార్యక్రమాన్ని ఇంత చక్కగా నిర్వహిస్తున్న ట్రస్మా అన్ని జిల్లాల కార్యవర్గ సభ్యులను అభినందించినారు.ఈ కార్యక్రమంలో మీట్ కన్వీనర్ హన్మకొండ ట్రస్మా అధ్యక్షులు ఎం సతీష్ కుమార్,ట్రస్మా పెద్దలు ఎన్.నారాయణ రెడ్డి, కె.భూపాల్ రావు,వరంగల్ ట్రస్మా అధ్యక్షులు సిహెచ్ నాగార్జున రెడ్డి,ట్రస్మా జనగాం అధ్యక్షులు పి వెంకట్ రెడ్డి,ట్రస్మా ములుగు అధ్యక్షులు పి వీరమల్లు,ట్రస్మా జయశంకర్ భూపాల పల్లి అధ్యక్షులు యు సాంబయ్య,ట్రస్మా మహబూబాబాద్ ఉపాధ్యక్షులు దేవేందర్ రెడ్డి,కరస్పాండెంట్ రామన్ గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్,ఆర్గనైజింగ్ సెక్రటరి ట్రస్మా హన్మకొండ ఆర్ రాజేష్ కుమార్,స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ గిరిదర్,ఆరు జిల్లాలకు చెందిన స్కూల్ కరస్పాడెంట్లు తదితరులు పాల్గొన్నారు.ముఖ్య అతిధి వర్ధన్నపేట శాసన సభ్యులు కెఆర్ నాగరాజు శ్రీధరాచార్యులు చక్కగా వ్యాఖ్యానం చేస్తున్నారని అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ముఖ్య అతిధి,అతిధులు ఠంయ్యాల శ్రీధరాచార్యులను సన్మానించారు.

# అనారోగ్యంతో విశ్రాంత ఉపాధ్యాయుడు మృతి

## ఇద్దరు అంధులకు వెలుగులు ప్రసాదించారు

## దుఃఖంలో కూడా నేత్రదానం చేసి స్ఫూర్తిగా నిలిచిన కుటుంబం

## అభినందించిన సదాశయ ఫౌండేషన్ స్థానికి కార్పొరేటర్ స్వరూపరాణి,సుధారెడ్డి



నమస్తే హైదరాబాద్ : అనారోగ్యంతో విశ్రాంత ఉపాధ్యాయుడు మృతి చెంది ఇద్దరి అంధులకు హన్మకొండ జిల్లాలోని 100ఫిట్ రోడ్డులోని అమరావతినగర్ కు చెందిన బవిరిశెట్టి సోమలింగం వెలుగు ప్రసాదించారు.ఎంతో మంది విద్యార్థులకు విద్యాబుద్ధులు చెప్పి వారి ఉన్నతా శిఖరాలకు సహకరించి చివరికి అనారోగ్యంతో మృతి చెంది తన నేత్రాలు ఇద్దరి అందులకు వెలుగు ప్రసాధించాలని సంకల్పంలో వారి కుమారులు బవిరిశెట్టి శశిధర్ ప్రసాద్. రవి, కోడళ్లు కురుణ,శ్వేత,స్వప్న మామ చనిపోయిన దుఖంలో ఉన్నా తన నేత్రాలను ఇద్దరు అంధులకు దానం చేసి వారికి వెలుగులు ప్రసాదించి మరణంలో కూడా అందరికీ స్ఫూర్తిని చాటుకున్నారు.వారి నేత్రాలను దానం చేస్తే ఇద్దరికి చూపును ప్రసాధించవచ్చని,మృతుని కుటుంబ సభ్యులకు సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి చౌడవరకు లింగమూర్తి అవగాన కల్పించారు.దీంతో స్పందించిన కుటుంబ సభ్యులు నేత్రదానంకు అంగీకరించారు.భార్య అనంతమ్మ,కుమారులు బవిరిశెట్టి శశిధర్ ప్రసాద్,రవి,కోడళ్లు కురుణ,శ్వేత, స్వప్న లను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు టి.శ్రవణ్ కుమార్,ప్రధాన కార్యదర్శి సీహెచ్ లింగమూర్తి,గౌరవ అధ్యక్షుడు సానా రామకృష్ణా రెడ్డి,ముఖ్య సలహాదారులు నూక రమేష్,జాతీయ కార్యదర్శి మేర్గు భీష్మాచారి,ప్రచార కార్యదర్శి కేవిస్ వాసు అభినందించారు.

# అన్నదాతల పాలిట మృత్యువుగా మారిన విద్యుత్ తీగలు..

పంట రక్షణకోసం ఏర్పాటు చేసిన విద్యుత్ తీగలు యమ పాశం అయ్యాయి. ఇద్దరు రైతులు మృత్యువాత పడ్డారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం గోవింద్ పూర్ లో విషాదం చోటు చేసుకుంది. అడవి పందుల నుంచి పంట రక్షణ కోసం పొలం చుట్టూ ఇనుప తీగ వేసి విద్యుత్ కనెక్షన్ ఇస్తుండగా విద్యుదాఘాతంతో ఇద్దరు అన్నదమ్ములకు చెందారు. గోవింద్ పూర్ కు చెందిన ఎరుకల జగన్ (48), ఎరుకల మల్లేశం(44) వ్యవసాయంతోపాటు తాపీ మేస్త్రీలుగా పని చేస్తూ జీవిస్తున్నారు. పొలంలో చెరకు, ఇతర పంటలను అడవి పందులు తరచూ ధ్వంసం చేస్తున్నాయి. పంటలను కాపాడుకునేందుకు గురువారం రాత్రి ఇద్దరూ పొలానికి వెళ్లి చుట్టూ ఇనుప తీగ ఏర్పాటు చేశారు. పొలం మీదుగా వెళు తున్న 32/11 కేవీ విద్యుత్తు తీగల నుంచి ఇనుప కంచెకు కనెక్షన్ ఇచ్చేందుకు యత్నిస్తుండగా ఇద్దరూ విద్యుదాఘాతానికి గురయ్యారు. జగన్, మల్లేశం పొలంలోనే ప్రాణాలు విడిచారు. అటుగా వెళ్లిన రైతులు ప్రమాదాన్ని గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారమిచ్చారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు





నమస్తే హైదరాబాద్ : :పలు మృతుల కుటుంబాలను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పరామర్శించారు.గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 66వ డివిజన్ హాసన్ పర్తి ప్రాంతానికి చెందిన మాజీ సర్పంచ్ బస్కూరి శ్రీనివాస్ తల్లి  బస్కూరి వనక్క ఇటీవల అనారోగ్యంతో మరణించగా శుక్రవారం వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు.అనంతరం మేకల ఆనందం చిన్నమ్మ మేకల పద్మ అనారోగ్యంతో మరణించగా వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఎమ్మెల్యే వెంట ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణ,సామాజిక బాధ్యత అంజనీ కుమారి సొంతం

- మహిళలు,యువతుల పట్ల జరుగుతున్న అఘాత్యాలపై అవగాహన సదస్సులు
- సామాజిక సేవే లక్ష్యంగా ఎంతోమందికి సేవలందిస్తున్న స్త్రీమూర్తి
- నేటి తరం మహిళలకు ఆదర్శం అంజనీ కుమారి సేవలు



నమస్తే హైదరాబాద్ : :క్రమశిక్షణ,సామాజిక బాధ్యత సామాజిక సేవకురాలు,సిఎస్సి కోర్టు సీనియర్ సూపరింటెండెంట్ అంజనీ కుమారి సొంతం.అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్బంగా అంజనీ కుమారి సేవలను గుర్తు చేసుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత.ఆమె చేసే,చేసిన కార్యక్రమాల గురించి చెప్పుకుంటూ పోతే అనేకం ఉంటాయి.ఒక క్రమశిక్షణ,సమాజం పట్ల బాధ్యత ముఖ్యంగా విద్యార్థిని,విద్యార్థుల పట్ల మక్కువతో అలాగే విద్యా విధానంలో వాళ్లకు కావాల్సిన మేలుకోలుపు అవగాహన సదస్సులు,బాల్య వివాహాలు,సెక్సువల్ హెరాస్మెంట్ గురించి అవగాహన సదస్సులు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని కస్తూరిబా విద్యాలయాలు అలాగే జ్యోతిబా పూలే విద్యాలయాలు,ట్రైబల్ వెల్ఫేర్ సోషల్ వెల్ఫేర్ మోడల్ స్కూల్స్ లో అవగాహన సదస్సులు నిర్వహించి ఉన్నతమైన స్థితికి వెళ్ళాలి అంటే మనకున్న ఒకే ఒక మార్గం చదువు అనే మార్గం,మన జీవిత దశ దిశ మారుస్తుందని విద్యార్థులకు అవగాహన కల్పించడం విద్య పట్ల వారికి మక్కువ కలిగేటట్లు ప్రేరణ తరగతులు నిర్వహించటం,అలాగే వాళ్లకి కావాల్సిన స్టడీ మెటీరియల్,ఎగ్జామినేషన్ మెటీరియల్ సమకూర్చడంలో ఆమె రెండు రాష్ట్రాలకు సంబంధించి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ అనేక సేవా కార్యక్రమాలు తనవంతుగా తనకున్న ఉద్యోగ బాధ్యతలు సంసార బాధ్యతలు ఉన్నా చదువు పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించాలని,చెడు అలవాట్లకు వారిని దూరముగా ఉంచాలని డ్రగ్స్ మాఫియా పై అవగాహన కల్పిస్తూ విద్యార్థులకు ఒక మంచి మార్గాన్ని ఇవ్వాలని,మన వంతు అని దృడ సంకల్పంతో ఆమె తనకున్న సమయంలో కొంత సమయం వారికోసం వెచ్చిస్తూ అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారు.వృత్తి రీత్యా తను న్యాయ వ్యవస్థలో పనిచేస్తున్న తనకొచ్చిన వేతనం నుండి తనకోసం తన ఫ్యామిలీ కోసం కాక కొంత సమాజానికి ఖర్చు చేస్తూ ముందుకు సాగుతున్న బహుదూరపు బాటసారి అంజనీ కుమారి.ఉమెన్స్ డే సందర్భంగా మనం ఆమెని ఆమె చేసే కార్యక్రమాలను గుర్తు చేసుకుంటూ నేటి స్త్రీలకు స్ఫూర్తిదాతగా సాగుతున్న స్త్రీమూర్తి అంజనీకుమారికి ఈ సంవత్సరం అనేక సంస్థలు నారీశక్తి నారీమణి,మదర్ తెరిసా,సరోజినీ నాయుడు,ఝాన్సీ లక్ష్మీబాయి సేవా మూర్తి ఇలా అనేక సంస్థలు అవార్డ్స్ ప్రకటించడం,మహిళా లోకానికిగర్వకారణము, అలాగే సమాజ సేవే కాక సాహిత్య రంగంలో కూడా ఆమె అనేక సంస్థలను ప్రోత్సహిస్తూ ముందుకు సాగుతున్నారు.అంజనీ కుమారి లాంటి వాళ్ల సమాజానికి చాలా అవసరం, ఆమె విద్య రంగంలోనే కాక సమాజంలో స్త్రీలకు జరుగుతున్న అనేక అఘాత్యాలు,అన్యాయాలపై ఆడవాళ్ళ పట్ల జరుగుతున్న అరాచక సంఘటనపై కూడా ఆమె అవగాహన సదస్సులు నిర్వహిస్తూ ప్రతిన పూని తన సేవానిరతిని చాటుకున్నారు. అలాగే అన్ని దానాల్లో కెల్లా విద్యాదానం చాలా గొప్పదని నమ్మిన అంజనీ కుమారి విద్యార్థుల పట్ల ఆమెకున్న గౌరవాన్ని,సమాజం పట్ల ఆమె బాధ్యత నేటి మహిళకు ఆదర్శమైన మహిళగా ముందుకు సాగాలని అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆమెకు శుభాకాంక్షలు తెలియజేస్తూ మున్ముందు స్త్రీల పట్ల విద్యార్థుల పట్ల అనేక సేవా కార్యక్రమాలు అవగాహన సదస్సులు చేపడుతూ మకుటం లేని మహారాణిగా ముందుకు సాగాలని కోరుకుందాం.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి

### ఎవరు కొనలేనిది, దొంగిలించలేనిది చదువు మాత్రమే

### విద్య ద్వారానే సమాజంలో తగిన గుర్తింపు

### టీపీసీసీ మహిళా వైస్ ప్రెసిడెంట్ చింతల నిర్మల రెడ్డి

నమస్తే హైదరాబాద్ : :విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని తమ లక్ష్యాలను చేరుకోవాలని టీపీసీసీ మహిళా వైస్ ప్రెసిడెంట్ చింతల నిర్మల రెడ్డి సూచించారు.శుక్రవారం చిలుకానగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10 వ తరగతి విద్యార్థినీ,విద్యార్థులకు యూత్ కాంగ్రెస్ నాయకులు సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో పెన్స్, పెన్సిల్స్,ఎగ్జామ్ ప్యాడ్స్ ఇతర స్టేషనరీ అందజేసే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ మహిళా వైస్ ప్రెసిడెంట్ చింతల నిర్మల రెడ్డి పాల్గొని విద్యార్థులకు అందజేశారు.ఈ సంధర్బంగా పిల్లలని ఉద్దేశించి నిర్మల రెడ్డి మాట్లాడుతూ ఈ పిల్లల నుండి మన మందరం నేర్చుకోవాల్సింది ఎంతో ఉందని, చదువు అనేది మనకి పెద్ద ఆస్తి,పిల్లలు బాగా చదువుకునేలా ఉపాధ్యాయులకు,తల్లిదండ్రులకు సహకరించి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. విద్యార్థులు ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించి మంచి ఉన్నత స్థాయిలో నిలవాలని అకాంక్షించారు.శక్తి సామర్థ్యాలను ఉత్తమంగా ప్రదర్శించి,గొప్ప ఫలితాలు సాధించే దిశగా విద్యార్థులు ఇష్టంతో చదవాలని సూచించారు.ఉత్తమ ప్రయత్నం చేయండి భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉందన్నారు. పదవ తరగతి పరీక్షలు రాస్తున్న ప్రతి ఒక్కరికి ఆల్ ద బెస్ట్ అని శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు,విద్యార్థిని,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.





## యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 388వ రోజు అన్నదానం




నమస్తే హైదరాబాద్ : యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా చెందిన డబ్బేట మౌనిక పుట్టిన రోజు సందర్భంగా డబ్బేట మౌనిక జితేందర్ దంపతుల సహకారంతో లూయిస్ ఆందుల ఆదర్శ పాఠశాల ఆటోనగర్ వరంగల్లో ఉన్న చిన్నారులకు 388వ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డబ్బేట జితేందర్ మౌనిక,జొన్నల వనిత,యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్,వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు), కానిస్టేబుల్ బొట్టు కమలాకర్,కోలా రాజేష్,ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్,అలువాల పృథ్వీ, ఉప్పరపల్లి రాజ్ కుమార్,మునిగాల రాంప్రసాద్, ఊరటి రవికుమార్,సృజన, జ్యోతి,భావన, బిటుకూరి యాకయ్య,పాలకుర్తి విష్ణు,ఎస్.కె ముస్తఫా,లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ (హైకోర్ట్ అడ్వకేట్),యాద రవి కుమార్,చెలిమల్ల అశోక్ కుమార్,తూనం రాము,సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్,మండల భూపాల్,వోడెం రాజశేఖర్ గౌడ్,నాగవెల్లి కార్తిక్,తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులకు గుడ్ న్యూస్.. గ్రూప్స్ ఫలితాల రిలీజ్ డేట్స్ వచ్చేశాయి

మార్చి 10న గ్రూప్ 1 పరీక్ష కి సంబంధించి అభ్యర్థుల ప్రొవిజినల్ మార్కులను విడుదల చేయనున్నట్లు టీజీపీఎస్సీ ప్రకటన జారీ చేసింది. ఈనెల 11న గ్రూప్ 2 జనరల్ ర్యాంకింగ్ జాబితాను విడుదల చేయనున్నారు. మార్చి 14న గ్రూప్ 3 జనరల్ ర్యాంకింగ్ జాబితా విడుదల చేస్తారు. ఈనెల 17న హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ పరీక్ష తుది ఫలితాలను వెల్లడించనున్నారు. మార్చి 19న ఎక్స్టెన్షన్ ఆఫీసర్ ఫలితాలు జనరల్ ర్యాంకింగ్స్  టీజీపీఎస్సీ రిలీజ్ చేయనుంది.తెలంగాణలో 563 పోస్టుల భర్తీకి గతేడాది అక్టోబర్ 21 నుంచి 27 వరకు గ్రూప్ -1 మెయిన్స్ పరీక్షలు టీజీపీఎస్సీ నిర్వహించింది. ప్రిలిమినరీ ఎగ్జామ్ తర్వాత క్వాలిఫై అయిన 31 వేల మందిలో 21 వేల మంది మెయిన్స్ పరీక్షలు రాశారు. వీరంతా ఉత్కంఠగా రిజల్ట్స్ కోసం వెయిట్ చేస్తున్నారు. 783 పోస్టుల భర్తీకీ గత నవంబర్ లో గ్రూప్-2 ఎగ్జామ్ నిర్వహించగా.. రెండున్నర లక్షల మంది అభ్యర్థులు పరీక్ష రాశారు. 1363 పోస్టుల భర్తీ కోసం నవంబర్ లో నిర్వహించిన గ్రూప్ -3 పరీక్షకు 2 లక్షల 69 వేల మంది హాజరైనట్లు అధికారులు తెలిపారు. ఈ మూడు పరీక్షలు రాసిన ఆశావహులు ఫలితాల కోసం ఉత్కంఠగా ఎదురుచూస్తున్న వేళ %u+ూాజ% పరీక్షా ఫలితాల విడుదల కు షెడ్యూల్ రిలీజ్ చేయడంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ఉద్యోగ నియామకాలకు సంబంధించి తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని టీజీపీఎస్సీ స్పష్టం చేసింది. ఎవరైనా గ్రూపు పరీక్షలకు సంబంధించి ఉద్యోగాల విషయంలో ఇప్పిస్తామని సంప్రదిస్తే వెంటనే టీజీపీఎస్ కి కంప్లైంట్ చేయాలని పేర్కొంది.

## మహిళలు రాజకీయాల్లో రావాలంటే ఆ.. త్యాగం చేయాల్సిందేః ఎంపీ డీకే అరుణ

రాజకీయాల్లో పురుషుల ఆధిక్యత ఎక్కువ అవుతుందనే.. మహిళా రిజర్వేషన్ బిల్లుకు కోసం ఏళ్ల తరబడి పోరాటం సాగింది. ఇటీవల మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదంతో చట్టసభల్లో మహిళలకు ప్రాధాన్యత పెరుగుతుందనే నమ్మకం ఏర్పడింది. ఈ బిల్లు ఆశతో రాజకీయాల్లో అవకాశాలు మెండు అనే నమ్మకం సగటు మహిళా కార్యకర్తలకు పెరిగింది. ఈ నేపథ్యంలో మహిళ దినోత్సవ వేళ.. రాజకీయాల్లోకి రావాలన్నా, రాణించాలన్న ఎం చేయాలో మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.రాజకీయాల్లోకి వచ్చే మహిళలు ఫస్ట్ ఫ్యామిలీ లైఫ్‌ను త్యాగం చేయాలని మహబూబ్ నగర్ పార్లమెంటు సభ్యులు డీకే అరుణ అన్నారు. రాజకీయాల్లోకి వచ్చాక ఫ్యామిలీకి టైమ్ కేటాయించే వీలు ఉండదన్నారు. 24 గంటల పాటు ప్రజా సేవ కోసం కష్టపడితేనే రాజకీయాల్లో రాణించగలమని చెప్పారు. మహిళలు ముఖ్యంగా రాజకీయాల్లోకి వచ్చాక ఎందుకు వచ్చామా అనే ఆలోచన చేయకుండా ఉండాలంటే ముందే అన్నిటికి ఓకే అనుకుంటేనా పాలిటిక్స్ లో అడుగుపెట్టాలన్నారు. బీజేపీ ఆఫీస్ లో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకల్లో భాగంగా మహిళా కార్యకర్తలకు ఆమె ఈ మేరకు దిశానిర్దేశం చేశారు. ఆరోగ్యం ముఖ్యమని.. అది బాగుంటేనే ఏదైనా చేయగలమని చెప్పారు. మహిళలు పనుల్లో పడి ఆరోగ్యాన్ని అశ్రద్ధ చేయవద్దని సూచించారు.

# సినిమా



## వైరల్ అవుతున్న జ్యోతిక కామెంట్స్

కుటుంబంతో సహా ముంబైకి మకాం మార్చిన జ్యోతిక, బాలీవుడ్ సినిమాలు, వెబ్ సిరీస్‌లపై దృష్టి సారిస్తోంది. జ్యోతిక మొదటి చిత్రం డోలీ సజా కే రహ్నా, ఇది 1998లో హిందీలో విడుదలైంది. ఇది కాదలక్కు ఆరి చిత్రానికి హిందీ రీమేక్ కావడం గమనార్హం. దాదాపు 25 సంవత్సరాల తర్వాత, ఆమె హిందీ చిత్రాలలో నటించడం ప్రారంభించింది. ఇటీవలే ఆమె నటించిన డబ్బా కార్టెల్ అనే వెబ్ సిరీస్ విడుదలైంది. ఇందులో జ్యోతిక ధూమపానం చేసే సన్నివేశాల్లో నటించి అందరినీ ఆశ్చర్యపరిచింది. ఈ వెబ్ సిరీస్ ముంబైలో ఫుడ్ డెలివరీ ట్రక్కుల ద్వారా జరిగే మాదకద్రవ్యాల అక్రమ రవాణా నేపథ్యంలో ఉంటుంది. ఈ సిరీస్ కోలమావు కోకిల చిత్రం ఆధారంగా రూపొందించారు. ఈ వెబ్ సిరీస్‌లో మలయాళ నటి నిమిషా సజయన్ కూడా కీలక పాత్ర పోషిస్తోంది.నెట్‌ఫ్లిక్స్‌లో విడుదలైన ఈ సిరీస్‌కు హితేష్ భాటియా దర్శకత్వం వహించారు. ఈ సిరీస్‌కు అభిమానుల్లో మంచి ఆదరణ లభిస్తోంది. కాగా జ్యోతిక ఈ వెబ్ సిరీస్‌కు సంబంధించి ఒక మీడియా సంస్థకు ఇంటర్వ్యూ ఇచ్చింది. అందులో, ఈ వెబ్ సిరీస్‌లోని 80 శాతం తారాగణం మహిళలే అని తెలిపింది అలాగే.. ఆమె మాట్లాడుతూ.. సాధారణంగా, దక్షిణ భారత సినిమా పురుషులపై దృష్టి సారించే చిత్రాలతో ఆధిపత్యం చెలాయిస్తుంది. ఇప్పుడు మార్పులు వచ్చాయి. బాలీవుడ్‌లో కూడా మార్పు వచ్చింది. దక్షిణ భారత సినిమాల్లో పురుష పాత్రలను బలమైన రీతిలో రాస్తారు. అందులో స్త్రీ పాత్రలు పూర్తి కావు. ముఖ్యంగా స్త్రీలు డాన్స్ చేయడానికి, హీరోలను ప్రశంసించడానికి అలవాటు పడ్డారు. అది ఇప్పటికీ కొనసాగుతోంది. ఇలాంటి చాలా సినిమాల నుంచి నాకు అవకాశాలు వచ్చాయి. అందులో నేను కూడా నటించాను.

అయితే, నేను వేరే దిశలో ప్రయాణించాలనుకున్నాను. ఏదో ఒక సమయంలో, నాకు, నటనకు ముఖ్యమైన పాత్రలను ఎంచుకోవడం ప్రారంభించాను. అదే నన్ను ఇప్పుడు ఈ స్థాయికి తీసుకొచ్చిందని ఆమె అన్నారు. ఈ కామెంట్స్ ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. నటుడు సూర్యతో వివాహం తర్వాత సినిమాల్లో నటించడం మానేసిన జ్యోతిక, చాలా కాలం తర్వాత 36 వయతినిలే చిత్రంతో తిరిగి ఎంట్రీ ఇచ్చింది. గత సంవత్సరం ఆయన నటించిన చిత్రాలు చైతన్, శ్రీకాంత్ విడుదలై మంచి స్పందనను అందుకున్నాయి.




## పుచ్చకాయను ఫ్రిజ్‌లో పెట్టి తింటున్నారా..?



పుచ్చకాయలో విటమిన్ %ూ, దీ, జ%, పొటాషియం, లైకోపీన్, బీటా కెరోటిన్ వంటి అనేక పోషకాలు ఉంటాయి. ఇవి శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. ముఖ్యంగా లైకోపీన్ అనే యాంటీఆక్సిడెంట్ శరీరాన్ని రోగనిరోధక శక్తిని పెంచేందుకు సహాయపడుతుంది. కానీ పుచ్చకాయను కోసిన తర్వాత ఫ్రిజ్‌లో ఉంచితే ఇందులోని లైకోపీన్, విటమిన్ %ూ, జ% వంటి ముఖ్యమైన పోషకాలు తగ్గిపోతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఫ్రిజ్‌లో ఎక్కువసేపు ఉంచితే ఫలంలో రసం మామూలుగా మారిపోతుంది. దాని రుచి తగ్గిపోతుంది.పుచ్చకాయలో నీటి శాతం 90% పైగా ఉంటుంది. కోసిన వెంటనే తింటే ఇది శరీరానికి ఎంతో మంచిది. అయితే కోసిన తర్వాత ఫ్రిజ్‌లో పెట్టినప్పుడు ఈ తేమతో బ్యాక్టీరియా పెరిగే అవకాశం ఉంది. ఇది ఫుడ్ పాయిజనింగ్‌కు దారితీసే అవకాశం ఉంది. ముఖ్యంగా చిన్న పిల్లలు, వయసైన వారైతే ఇలాంటి ఫ్రిజ్ పండ్లను తినకుండా ఉండటం మంచిది. ఫ్రిజ్‌లో ఉంచిన పుచ్చకాయ తిన్న తర్వాత కొన్ని గంటల్లోనే కడుపు నొప్పి, వాంతులు, విరేచనాలు వచ్చే అవకాశాలు ఉంటాయి.

పుచ్చకాయ సహజంగా శరీరాన్ని చల్లగా ఉంచే స్వభావం కలిగి ఉంటుంది. అందుకే దీనిని ఎక్కువగా వేసవిలో తింటుంటారు. కానీ ఫ్రిజ్‌లో ఉంచిన పుచ్చకాయ మరింత చల్లగా మారిపోతుంది. దీన్ని తిన్న వెంటనే కొందరికి దగ్గు, జలుబు, గొంతు సమస్యలు రావచ్చు. ముఖ్యంగా రాత్రి పూట చల్లటి పుచ్చకాయ తింటే జీర్ణక్రియ మందగించడమే కాకుండా అజీర్ణ సమస్యలు రావచ్చు. అలాగే ఇది ఎక్కువ నీటి శాతం కలిగి ఉండటం వల్ల తరచూ మూత్ర విసర్జనకు వెళ్లాల్సి రావచ్చు. దీంతో నిద్రకు అంతరాయం కలుగుతుంది.పుచ్చకాయను కోసిన వెంటనే తినేయడం ఉత్తమం. ఒకవేళ ఫ్రిజ్‌లో ఉంచాల్సి వస్తే రంధ్రాలు ఉన్న మూతతో కవర్ చేసి ఉంచాలి. దీని వల్ల ఫలంలో ఎక్కువగా తేమ ఉండకుండా బ్యాక్టీరియా పెరగకుండా ఉంటుంది. అయితే నిపుణుల ప్రకారం పుచ్చకాయను కోసిన వెంటనే 2-3 గంటలలోపే తినేయడం ఆరోగ్యానికి మంచిది.పుచ్చకాయ రాత్రి తినడం ఆరోగ్య నిపుణులు సిఫారసు చేయడం లేదు. ఎందుకంటే రాత్రి సమయంలో జీర్ణక్రియ మందగిస్తే కడుపులో గందరగోళం కలుగుతుంది. అలాగే ఇందులో అధిక నీటి శాతం ఉండటం వల్ల తరచూ మూత్ర విసర్జన అవసరమవుతుంది. ఇది నిద్రకు అంతరాయం కలిగించవచ్చు. కాబట్టి పుచ్చకాయను ఉదయం లేదా మధ్యాహ్నం సమయంలో తినడం ఉత్తమం.పుచ్చకాయను పూర్తిగా తినలేకపోతే దానిని జ్యూస్ చేసుకుని తాగడం ఉత్తమం. అలాగే పుచ్చకాయ ముక్కలను వడగట్టి నిల్వ చేసుకోవచ్చు. కానీ ఫ్రిజ్‌లో ఉంచి మరుసటి రోజు తినడం వల్ల దాని పోషకాలు తగ్గిపోతాయి. అందుకే తాజా పుచ్చకాయను తినడమే ఉత్తమమైన ఎంపిక. పుచ్చకాయ వేసవి కాలానికి మంచి శరీర శీతల పండుగా మారినా దీన్ని సరైన పద్ధతిలో తినకపోతే ఆరోగ్య సమస్యలు ఎదురవుతాయి. ఫ్రిజ్‌లో ఉంచిన తర్వాత తినడం వల్ల పోషకాలు తగ్గిపోతాయి బ్యాక్టీరియా పెరిగే అవకాశం ఉంటుంది. ఫుడ్ పాయిజనింగ్ ప్రమాదం ఉంటుంది. అందుకే పుచ్చకాయను కోసిన వెంటనే తినడం ఆరోగ్యానికి మంచిది.

## ఈ పొదుపు చిట్కాలతో కోటీశ్వరులయ్యే చాన్స్..



చదువు పూర్తయి ఉద్యోగంలో చేరే వయసు ఇది. ఈ సమయంలో యువతకు చాలా ఆర్థిక స్వేచ్ఛ ఉంటుంది. ఉద్యోగ రీత్యా ఇంటికి దూరంగా ఉండే పరిస్థితి కలుగుతుంది. ప్రతినెలా చేతికి జీతం అందుతుంది. ఇదే సమయంలో ప్రలోభాలు, అధిక ఖర్చులకు దూరంగా ఉండాలి. పొదుపు చేయడాన్ని మొదలు పెట్టాలి. ప్రతి నెలా రూ.10 వేలు చొప్పున స్టాక్స్ లో పెట్టుబడి పెడితే 20 ఏళ్లకు సుమారు రూ.ఒక కోటి వరకూ దాచుకోవచ్చు. కానీ ఆ సమయంలో వీరు డబ్బులను దుబారా చేసి, మరో పదేళ్ల తర్వాత పొదుపు ప్రారంభిస్తే కేవలం రూ.23 లక్షలు మాత్రమే దాచుకోగలరు. అయితే చాలామంది బ్యాంకుల్లో ఫిక్స్ డ్ డిపాజిట్లు చేయడానికి ఆసక్తి చూపుతారు. ఇంట్లోని పెద్దవారు కూడా అలాగే చేయాలని సలహా ఇస్తారు. కానీ 20 ఏళ్ల వయసులో ఉన్న యువతులు ఎస్ఐపీ (సిప్)ని ప్రారంభించవచ్చు. అవి దీర్ఘకాలంలో అత్యధిక రాబడి ఇస్తాయి.

పెళ్లయిన మహిళలుపెళ్లి అనేది జీవితంలో అతి ముఖ్యమైన ఘట్టం. వివాహ సంబంధాల సమయంలో డబ్బు విషయాలను మాట్లాడటానికి మహిళలు సంకోచిస్తారు. కానీ భాగస్వామి ఆర్థిక జీవితం, అలవాట్ల గురించి తెలుసుకోవడం చాలా అవసరం. ఎందుకంటే భవిష్యత్తులో ఆర్థిక ఇబ్బందులు లేకుండా ఉండాలంటే ఇద్దరికీ క్రమశిక్షణ, పొదుపు ఉండాలి. దానికి అనుగుణంగా పొదుపు ప్రణాళికలు అమలు చేయాలి.

30 ఏళ్ల వయసులో.. 30 ఏళ్లు వచ్చేసరికీ సంపదను పెంచుకునే చర్యలను వేగవంతం చేసుకోవాలి. దాని కోసం పెట్టుబడులను పెంచాలి. ముందుగా కనీసం ఆరు నెలల నుంచి తొమ్మిది నెలల ఖర్చులకు సరిపడే డబ్బులను ఉంచుకోవాలి. ఇల్లు కొనుగోలు చేయాలంటే దాదాపు 40 శాతం డౌన్ పేమెంట్ మీ వద్ద ఉండాలి. భాగస్వామితో కలిసి రుణం తీసుకుంటే, ఈఎంఐలను సమానంగా జమ చేయాలని నిర్ణయించుకోవాలి. అలాగే మీపై ఆధార పడిన తల్లిదండ్రుల బాధ్యతలు తీసుకోవాలి. వారికి ఆరోగ్య బీమా తీసుకోవాలి. పిల్లల చదువులు, ఉద్యోగ విరమణ ప్రణాళికలను రూపొందించుకోవాలి. వీటి కోసం మీ ఆర్థిక ప్రణాళికాదారుడిని సంప్రదించాలి. దీర్ఘకాలిక లక్ష్య విలువలు చాలా పెద్దవిగా ఉంటాయి. కాబట్టి మీ కార్పస్ లో దాదాపు 30 శాతం ఈక్విటీ కేటాయింపు ఉండేలా చూసుకోవాలి.

## ఫైనల్ గెలిస్తే రోహిత్ శర్మకు బంపర్ ఆఫర్ ఇవ్వనున్న బీసీసీఐ!




2025 ఛాంపియన్స్ ట్రోఫీ ముగిసిన తర్వాత పలువురు క్రికెటర్లు వన్డేలకు గుడ్‌బై చెప్పిన సంగతి తెలిసిందే. స్టీవ్ స్మిత్, ముష్ఫికర్ రహీం వన్డే క్రికెట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించగా, ఇంగ్లాండ్ కెప్టెన్ జోస్ బట్లర్ తన కెప్టెన్సీకి రాజీనామా చేశాడు. ఇప్పుడు ఇదే బాటలో రోహిత్ శర్మ కూడా ఫైనల్ మ్యాచ్ అనంతరం వన్డేలకు రిటైర్మెంట్ ప్రకటిస్తారా? లేక కెప్టెన్సీకి గుడ్‌బై చెబుతారా? అనే ఊహాగానాలు క్రికెట్ వర్గాల్లో చక్కర్లు కొడుతున్నాయి. అయితే, ఒకవేళ భారత్ ఛాంపియన్స్ ట్రోఫీ గెలిస్తే, బీసీసీఐ రోహిత్ శర్మకు ఓ సర్‌ప్రైజ్ గిఫ్ట్ ఇవ్వబోతోందని సమాచారం. ఫైనల్‌లో భారత్ విజయం సాధిస్తే, రోహిత్ కెప్టెన్సీని మరో రెండు సంవత్సరాల పాటు పొడిగించనున్నట్లు క్రికెట్ వర్గాలు చెబుతున్నాయి. అంటే 2027 వన్డే ప్రపంచకప్ వరకు రోహిత్ కెప్టెన్‌గా కొనసాగవచ్చని అంటున్నారు.అయితే ఈ విషయమై హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్, చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్, రోహిత్ శర్మ కలిసి ఒకసారి సమీక్షించనున్నారు. రోహిత్ రిటైర్మెంట్ నిర్ణయం పూర్తిగా వ్యక్తిగతమైనదే అని బీసీసీఐ వర్గాలు తెలిపాయి.రోహిత్ కొనసాగుతారా? లేక వీడ్కోలు పలుకుతారా?

రోహిత్ శర్మ వచ్చే ఏప్రిల్‌లో 38 ఏళ్లు పూర్తి చేసుకోబోతున్నారు. అంటే 2027 వన్డే ప్రపంచకప్ నాటికి 40 ఏళ్లు దాటుతారు. ఈ వయసులో కూడా వన్డే క్రికెట్‌ను కొనసాగిస్తారా? లేదా కెప్టెన్సీ నుంచి తప్పుకుంటారా? అన్నది ఆయన ఫిట్‌నెస్‌పై ఆధారపడి ఉంటుంది.

ఐసీసీ టోర్నీల్లో అరుదైన ఘనత సాధించిన ఏకైక కెప్టెన్ రోహిత్ శర్మ గతేడాది టీమిండియాను 2024 టీ20 ప్రపంచకప్ ఛాంపియన్‌గా నిలిపాడు. అయితే, ఆ తర్వాత అంతర్జాతీయ టీ20 ఫార్మాట్‌కు వీడ్కోలు పలికాడు. ఇప్పుడు ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌కు టీమిండియాను చేర్చడం ద్వారా మరో అరుదైన రికార్డు నమోదు చేశాడు. రోహిత్ ఐసీసీ వన్డే వరల్డ్‌కప్, ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్, టీ20 వరల్డ్‌కప్, ఛాంపియన్స్ ట్రోఫీ టోర్నీల్లో తన జట్టును ఫైనల్‌కు తీసుకువెళ్లిన ఏకైక కెప్టెన్‌గా నిలిచాడు. ఈ ఘనత ఇప్పటివరకు ఏ భారత కెప్టెన్‌కి దక్కలేదు.

ఫైనల్ తర్వాత రోహిత్ భవిష్యత్తు? ఒకవేళ భారత్ ఛాంపియన్స్ ట్రోఫీ గెలిస్తే, రోహిత్ కెప్టెన్సీ ఇంకొంతకాలం కొనసాగుతుందా? లేక రోహిత్ రిటైర్మెంట్ తీసుకుంటారా? అన్నది ఆసక్తికరంగా మారింది. మార్చి 9న ఫైనల్ తర్వాత బీసీసీఐ రోహిత్ భవిష్యత్తుపై అధికారిక ప్రకటన చేసే అవకాశం ఉంది.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..